



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శుక్రవారం, 06 జూన్ 2025

పేజీలు 15


# రెసిడెన్సిలోనూ దోపిడీ పర్వం..

- విద్యాహక్కు చట్టాన్ని యదేచ్ఛగా విక్రయిస్తున్న చోద్యం చూస్తున్న విద్యాశాఖ అధికారులు



ధర్మవరం టౌన్ న్యూస్: ధర్మవరం పట్టణంలోని కాకతీయ విద్యాసం స్థలు తల్లిదండ్రులకు కమ్మని కట్టు కథలు చెబుతూ.. యదేచ్ఛ అక్రమ దోపిడీకి తెర లేపాయి. కేవలం స్టేట్ సిలబస్ బోధించడానికి మాత్రమే అనుమతులు తీసుకొని తమ వద్ద సెంట్రల్ సిలబస్ ఉందంటూ అబద్దాలను వడ్డిస్తున్నారు. ఫలితంగా సీబీఎస్ఈ కరికులం లో తమ పిల్లలకు విద్య బోధన ఉంటుందన్న ఆశతో తల్లిదండ్రులు వేలకు వేలు ఫీజులు అప్పులు చేసి మరి కడుతున్నారు. ఇక పుస్తకాల విషయానికి వస్తే పుస్తకాలు కొనాలని, యూనిఫామ్, టై బెల్ట్ షూస్ కూడా తమ వద్దే కొనాలని హుకుం జారీ చేస్తున్నారు. తమ వద్ద పుస్తకా లు కొనని పక్షంలో తరగతులకు హాజరు కానివ్వమంటూ బెదిరిస్తున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యేలోపే ప్రతి విద్యార్థితో వేలాది రూపాయలు వసూలు చేసుకుని అధిక ధరలకు పుస్తకాలను విక్రయి స్తున్నారు.

**రెసిడెన్సిలోనూ దోపిడీ పర్వం..**

ధర్మవరం పట్టణానికి చుట్టుపక్కల ఉన్న గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఎరవేసి, వారిని తమ పాఠశాలలో చేరే విధంగా మభ్య పెట్టడంలో కాకతీయ యాజమాన్యానికి మించిన వారు లేరంటే అతిశయోక్తి కాదు. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల కార్యాలయంలో సంప్రదించగానే రెసిడెన్సి దోపిడీ పర్వం మొదలవుతుంది. ఇప్పటికే సీట్లు అయిపోతున్నాయి. కాట్ బుకింగ్ పేరిట మీరు సగానికి పైగా ఫీజు చెల్లిస్తేనే సీట్ ఉంటుందని ఆందోళనకు గురి చేస్తున్నారు. చేసేదిలేక తల్లిదండ్రులు

మిగతా 4లో

# మెగా డీఎస్సీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు..

- ఎస్పీ వి.రత్న
- పరీక్ష కేంద్రం వద్ద పటిష్ట భద్రత



8లో

# వేరుశనగ విత్తనం నాణ్యతగా ఉంటేనే తీసుకోండి

- వేరుశనగను పక్కదారి పట్టిస్తే చర్యలు తప్పవు
- వేరుశనగ విత్తన పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- పంపనూరులో వేరుశనగ విత్తన పంపిణీని కలెక్టర్ తో కలిసి ప్రారంభించిన సునీత
- ఎమ్మెల్యే సునీత వ్యవసాయ పరంగా ఎన్నో విలువైన సూచనలు ఇస్తుంటారు.. కలెక్టర్
- వేరుశనగ పంపిణీ, ప్రాసెసింగ్ పై నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్న కలెక్టర్
- పలు అంశాలపై కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే సునీత



**అనంతపురం మేజర్ న్యూస్ :** ప్రభుత్వం పంపిణీ చేస్తున్న వేరుసెనగ విత్తనం నాణ్యతను ఒకటికి రెండు సార్లు పరిశీలించి తీసుకోవాలని.. ఎక్కడైనా నాణ్యత లోపిస్తే వెంటనే వెనక్కు ఇవ్వాలని రైతులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. ఆత్మకూరు మండలం, పంపనూరు రైతుసేవా కేంద్రంలో రైతులకు విత్తన వేరుశెనగ పంపిణీని ఆమె జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులతో పాటు రైతులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. రైతులకు ఎమ్మెల్యే సునీత, కలెక్టర్ చేతుల మీదుగా విత్తనం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఇటీవల చెన్నేకొత్తపల్లిలో వేరుసెనగ విత్తనం గోదాంని పరిశీలించి నప్పుడు.. ఒకే బస్తాలో ఐదారు రకాలు కలిసి ఉందని.. ఆలోడ్ వెంటనే వెనక్కు పంపినట్టు చెప్పారు. రైతులు కూడా నాణ్యత చూసుకుని తీసుకోవాలని.. ఈ విషయం లో ఎక్కడా రాజీపడవద్దని సూచించారు. జిల్లాకు ఇప్పటి వరకు 50వేల క్వింటాళ్లు మాత్రమే వచ్చిందని.. రైతుల నుంచి డిమాండ్ ఎక్కువగా ఉన్న నేపథ్యంలో విత్తనం త్వరగా తెప్పించాలని కలెక్టర్ ను కోరారు. అలాగే వేరుసెనగ సాగు చేసే రైతులు మాత్రమే విత్తనం తీసుకోవాలని.. దానిని బయట మార్కెట్లో విక్రయించాలని చూడవద్దన్నారు. ప్రభుత్వం ఎంతో ఖర్చు భరిస్తూ సబ్సిడీ పై విత్తనం అందిస్తోందని.. ఇలాంటి సమయంలో దీనిని పక్కదారి పట్టిస్తే.. కఠిన చర్యలు తప్పవన్నారు. మరోవైపు పలు అంశాల పై జిల్లా కలెక్టర్ కు ఎమ్మెల్యే సునీత వినతి పత్రం అందజేశారు. ఆత్మకూరు మండలంలో తోపుదుర్తి రిజర్వాయర్ కోసం 700ఎకరాల భూసేకరణ చేయాలని

మిగతా 2లో

# జానెడు జాగా ఇవ్వాలంటే అనేక నిబంధనలు..!

- అధికారుల సహాయకులకు అడ్డగోలుగా పట్టాలు - కలెక్టర్ సారూ.. స్పందించండి

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: వడ్డించే వాడు మనవాడు అయితే చివరాఖరున కూర్చున్నా వచ్చే ఇబ్బందేమీ లేదు అన్న సామెతను నిజం చేస్తూ పుట్టపర్తి జిల్లా కేంద్రంలో కలెక్టరేట్, ఆర్డీఓ, తహసిల్దార్ కార్యాలయాలలో పనిచేస్తున్న సిబ్బంది అడ్డగోలుగా పట్టాలు పొందారు. మరికొందరైతే అధికారి మా మాట వింటున్నాడు మీకు పట్టా కావాలంటే ఇంత మొత్తం ఇచ్చుకుంటే చాలు మీ ఇంటికి తెచ్చి ఇస్తారంటూ వసూళ్లు కూడా చేశారు.. చేస్తున్నారు. జిల్లా కేంద్రానికి సమీపంలో ఇళ్ల పట్టాలు ఇవ్వకూడదనే నిబంధన ఉన్నప్పటికీ అధికారులు నిబంధనలకు నీళ్లు వదిలేసారా లేక మామూళ్ల మత్తులో జోగుతున్నారా అనే విమర్శలు సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పుట్టపర్తి జిల్లా కేంద్రం కావడంతో భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. ఇదే అతనుగా భావించిన రెవెన్యూ కార్యాలయ సిబ్బంది తమ "నైపుణ్యత"ను ప్రదర్శించి పప్పు బెల్లాళ్ల కుటుంబ సభ్యుల పేర్ల మీద బంధువుల పేర్ల మీద వందలాది ఎకరాల విలువైన భూములను అప్పనంగా కాజేశారు. గత నాలుగేళ్లుగా ఈ తంతు నడిచిన గతంలో ఎప్పుడో పట్టాలు పొందినట్లు రికార్డులను తారుమారు చేసి నకిలీ పట్టాలు పుట్టించారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి, పెద్ద కమ్మవారి పల్లి , ప్రశాంతి నిలయం, పుట్టపర్తి మండలం కప్పల బండ తదితర విలువైన గ్రామ పొలాల్లో రాత్రికి రాత్రే పట్టాలు సృష్టించేశారు. పుట్టపర్తి తహసిల్దార్ కార్యాలయంలో పనిచేసే ఓ ఆపరేటర్ కు 6 ఎకరాలు, కలెక్టరేట్ లో అటెండర్ గా పనిచేస్తున్న వ్యక్తి, ఆయన కుటుంబ




మిగతా 2లో




## ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం



గార్లదిన్నె మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయం నందు గ్రంథాలయాధికారిణి కె. యం. శిరీష ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 39 రోజుల వేసవి విజ్ఞాన శిబిరం (సమ్మర్ క్యాంపు) ముగింపు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి శిరీష మాట్లాడుతూ...పిల్లలు అభివృద్ధి చెందాలంటే పుస్తక పఠనము చాలా అవసరమని పుస్తక పఠనం వల్ల పిల్లల్లో మేధాశక్తి పెంపొందుతుందని కొనియాడారు, చిన్నతనంలోనే గ్రంథాలయం రావడం అలవాటు చేసుకోవడం వలన భవిష్యత్తులో మంచి చక్కటి బాట వేస్తాయని ఉన్నతంగా ఎదిగే అవకాశం కల్పిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 39 రోజులపాటు వేసవి విజ్ఞాన శిబిరం (సమ్మర్ క్యాంప్) నిర్వహించిన కార్యక్రమంలో కథలు చెప్పడం, పుస్తకాలు చదవడం, క్విజ్, చిత్రలేఖనం, మ్యూజికల్ చైర్స్, స్కిప్పింగ్, చెస్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు గ్రంథాలయాధికారిణి చేత బహుమతులు ప్రదానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత



పామిడి మేజర్ న్యూస్: మండల వ్యాప్తంగా గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఎంపీడీవో తేజోష్ణ గ్రామాలలో సచివాలయ సిబ్బంది మొక్కలు నాటి పర్యావరణం పైన ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రకృతిని ప్రేమించడం, ప్రకృతితో కలిసి జీవించడం ద్వారానే మనిషి మనుగడ సరైన మార్గంలో ముందుకు సాగుతుందని , మన జీవితాలను మార్చేందుకు అదే విధంగా పర్యావరణాన్ని కాపాడుకునేందుకు మన జీవన విధానంలో మార్పులు రావలసిన అవసరం ఉందని, సూచించారు పచ్చని వాతావరణం మన భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే. పర్యావరణ ప్రాముఖ్యత గురించి, ప్రజలకు అవగాహన పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సచివాలయం సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు పట్టణంలో ఆటో నగర్ బైపాస్ రోడ్డు నందు ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రలో భాగంగా 400 మొక్కలను నాటినారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితులలో వాతావరణ కాలుష్యం చాలా ఎక్కువగా జరుగుతున్నది కనుక ప్రతి ఒక్కరూ చెట్లను నాటి వాతావరణ కాలుష్యాన్ని నిర్మించాలని, పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఆంధ్ర ప్రదేశ్ ని హరితాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సునీత, అంజలి రెడ్డి, టీడీపీ నాయకులు వెంకటేష్ రెడ్డి, కిరోసిన్ బాబు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజ రెడ్డి , ఎమ్.ఈ దస్తగిరి, ఎమ్.హెచ్.ఓ. శోభన్ రెడ్డి, ఏ.ఈ. జనార్దన్, శానిటేషన్ ఇన్స్ పెక్టర్లు శంకర్, నిజాముద్దీన్, టి.ఎమ్.సి. గంగులయ్య, మెప్మా సిబ్బంది సీ.ఓలు, ఆర్పీ లు పాల్గొన్నారు.

## 9వ షైనింగ్ స్టార్స్ కార్యక్రమం

### - జిల్లావ్యాప్తంగా 222 మంది విద్యార్థులు ఎంపిక

### ఒక్కో విద్యార్థికి రూ.20 వేలు చొప్పున నగదు పురస్కారం

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లో, జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించాలనే మంచి ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించడానికి షైనింగ్ స్టార్స్ కార్యక్రమాన్ని నిర్వహించడానికి నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 9న షైనింగ్ స్టార్స్ కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు ఆదేశాలు జారీ చేశారు. అందులో భాగంగా అనంతపురం జిల్లాకు సంబంధించి తాజాగా విడుదల అయిన పదో తరగతి పరీక్షల ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన 187 మంది, ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన 35 మంది, మొత్తం 222 మంది విద్యార్థులను ఎంపిక చేసి జాబితాను జిల్లా విద్యాశాఖకు పంపించడం జరిగింది. ఎంపికైన విద్యార్థులందరికీ ఈనెల వచ్చే సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల డ్రామా హాలులో ఉదయం 10:30 గంటలకు నగదు పురస్కారాలు అందజేయనున్నారు. అందుకు సంబంధించి జిల్లా విద్యాశాఖ ఏర్పాట్లను చేస్తుంది. విద్యార్థులతో పాటు వచ్చే వారి తల్లిదండ్రులకు కూడా భోజన వసతి కల్పించనున్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించే షైనింగ్ స్టార్స్ కార్యక్రమానికి అందరూ సహకరించి విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. ప్రసాద్ బాబు, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ గోవింద నాయక్ తెలిపారు.

# మొక్కలు నాటండి... పర్యావరణాన్ని రక్షించండి...

### - ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



నార్పల మేజర్ న్యూస్ ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా నార్పల మండలం, గూగూడు గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆర్డీ ఓ కేశవ నాయుడు తో కలిసి నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మొక్కలు నాటారు.అనంతరం పర్యావరణ పరిరక్షణ మనందరి కర్తవ్యం, పర్యావరణాన్ని కాపాడటానికి కృషి చేద్దామని పేర్కొంటూ, మొక్కలు విరివిగా నాటుతామని, పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామని, ప్లాస్టిక్ కవర్లను,వస్తువులను నివారించి, బయోడిగ్రేడబుల్ బ్యాగులు వాడుదామని అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, హాజరైన ప్రజలచే ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రతిజ్ఞ చేయించారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించేందుకు ప్రతి ఒక్కరము కృషి చేయాలని కోరారు. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ సవరణ చట్టం మేరకు ఒకసారి వాడి, పడేసే ప్లాస్టిక్ వస్తువుల తయారీ, దిగుమతి, నిల్వ, సరఫరా వినియోగాన్ని నిషేధిద్దామని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణానికి, జీవరాశి మనుగడకు పెనుముప్పుగా మారినాయని శ్రావణిశ్రీ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# వేరుశనగ విత్తనం నాణ్యతగా ఉంటేనే తీసుకోండి

మొదటి పేజీ తరువాయి



గతంలో ప్రయత్నం చేశారని.. కానీ అక్కడ రిజర్వాయర్ నిర్మించలేదన్నారు. ఆ రైతులకు బ్యాంకుల్లో లోన్ల విషయంలో బ్యాంకర్లు పెండింగ్ లో ఉంచారన్నారు. రైతులు సాగులో ఉన్న నేపథ్యంలో రుణాలు రెన్యువల్, కొత్త రుణాలు ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు.

**విత్తన పంపిణీపై నిరంతరం పర్యవేక్షణ, నిఘా ఉండాలి.. జిల్లా కలెక్టర్**

ప్రస్తుతం వేరుసెనగ విత్తన పంపిణీ జరుగుతున్న నేపథ్యంలో వ్యవసాయశాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ ఉండాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ సూచించారు. గత ఏడాది 40శాతం అధికంగా వర్షం వచ్చినా.. సకాలంలో రాకపోవడం వలన రైతులు నష్టపోయారన్నారు. ఈ ఏడాది కూడా 40శాతం అధికంగా వర్షం ఉంటుందని శాస్త్రవేత్తలు సూచించారని.. అయితే సకాలంలో వర్షాలు వస్తే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీత స్వతహాగా రైతు కావడం వలన తనకు ఎప్పుడూ వ్యవసాయ పరంగా చాలా విలువైన సూచనలు, సలహాలు ఇస్తుంటారని.. ఇవి తనకు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. వీటిని ఒక్కోసారి జిల్లా అంతటా అమలు చేస్తుంటామన్నారు. ఇలాంటి విలువైన సలహాలు ఇస్తున్న ఎమ్మెల్యే సునీతకు కృతజ్ఞతలు చెబుతున్నట్టు కలెక్టర్ తెలిపారు. వేరుసెనగ పంపిణీపై కూడా ఎమ్మెల్యే ఇచ్చిన సూచనలను పరిగణలోకి తీసుకుంటామన్నారు. జిల్లాలో వేరుసెనగ విత్తన నాణ్యతగా నిఘా, పర్యవేక్షణ ఉండాలన్నారు. జిల్లాలో 14చోట్ల ప్రాసెసింగ్ సెంటర్లు ఉన్న నేపథ్యంలో వ్యవసాయశాఖ అధికారులు తరచూ వీటిని పరిశీలించాలన్నారు. గ్రామ స్థాయిలో కూడా వ్యవసాయశాఖ సిబ్బంది విత్తనం పరిశీలించిన తర్వాతనే తీసుకోవాలన్నారు. విత్తన పంపిణీకి వారం పది రోజుల ముందు నుంచి ముమ్మరంగా తనిఖీలు ఉండాలన్నారు. రైతులకు కూడా ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు అందించాలని కలెక్టర్ సూచించారు.

# జానెడు జాగా ఇవ్వాలంటే అనేక నిబంధనలు..!

మొదటి పేజీ తరువాయి



సభ్యుల పేరు మీద కప్పలబండ గ్రామ పొలంలో 5 ఎకరాల భూమి పట్టా చేయించుకున్నారు. పుట్టపర్తి తహసిల్దార్ కార్యాలయంలోని వీఆర్ఏలు పెడబల్లి, కప్పల బండ, ఎనుములపల్లి గ్రామ సర్వే నెంబర్లలో వారి పేరు మీద వారి బంధువుల పేర్లు మీద పదుల సంఖ్యలో ఎకరాలను పట్టాకు తెచ్చుకున్నారు. ఆర్డిఓ కార్యాలయంలో అటెండర్ గా పనిచేస్తున్న ఓ వ్యక్తి ఆయన, ఆయన బంధువుల పేర్లు మీద అమకొండ పాలెం, ఎనుములపల్లి గ్రామ సర్వే నెంబర్లలో 9 ఎకరాలు పట్టా పొందారు. పెడబల్లి, కొట్లపల్లి, వెంగళమ్మ చెరువు, అమకొండ పాలెం సర్వే నెంబర్లలో గ్రామ రెవెన్యూ సహాయకులు పదుల సంఖ్యలో ఎకరాలను అడ్డగోలుగా పట్టాలు తెచ్చుకున్న ఎవరూ పట్టించుకోవడం లేదు. నిరుపేదలకు జానెడు జాగా ఇవ్వాలంటే అనేక నిబంధనలు చూపించే అధికారులు వారి కార్యాలయాల్లో పని చేస్తున్న సిబ్బందికి అప్పనంగా వందల ఎకరాల భూములు ఎలా కట్టబెట్టారు అన్నదానిపై సర్వత్ర విమర్శల వ్యక్తం అవుతూనే ఉన్నాయి. అధికారి బదిలీ జరిగి నూతనంగా మరో అధికారి బాధ్యతలు చేపట్టిన ప్రతిసారి ఇలా కొత్త పట్టాలు పుట్టుకొస్తూనే ఉన్నాయి. సాక్షాత్తు కలెక్టరేట్లో పని చేస్తున్న సిబ్బంది కూడా ఇలా అడ్డగోలు పట్టాలు పొందుతున్న తీరుపై అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి అక్రమంగా వందల ఎకరాలు పట్టాలు పొందిన వాటి గురించి సమగ్ర విచారణ జరిపించి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.

## పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు : ఎంపీడీవో



గార్లదిన్నె మేజర్ న్యూస్ : పచ్చనిచెట్లు ప్రగతికి మెట్లు అని ఎంపీడీవో యోగానంద రెడ్డి పేర్కొన్నారు. కార్యాలయాల ఆవరణలో మొక్కలను గురువారం నాటారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పర్యావరణ సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడానికి ప్రపంచ వ్యాప్తంగా ప్రజలను ప్రోత్స హించడం లక్ష్యంగా పనిచేయాలన్నారు. ప్రకృతి లేకుండా జీవితం సాధ్యం కాదని దీని కోసం పర్యావరణాన్ని సురక్షి తంగా ఉంచడం కోసం పర్యావరణం కలుషితం కాకుండా తగు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యు ఆర్వో డి దామోదరమ్మ , పంచాయతీ సెక్రెటరీ చంద్రశేఖర్ , మండల కన్వీనర్ పాండు గేట్ కృష్ణారెడ్డి , ఈశ్వరయ్య, గుత్తా హరి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**గుత్తి, మేజర్ న్యూస్ :** భావితరాలకు కాలుష్య రహిత సమాజాన్ని అందించేందుకు ప్రతీ ఒక్కరూ పర్యావరణ పరిరక్షణను సామాజిక బాధ్యత గా తీసుకోవాలని మునిసిపల్ కమీషనర్ జబ్బర్ మీయా, గేట్స్ కళాశాల కరస్పాండెంట్ వీకే పద్మవతమ్మ, యంపిడిఓ ప్రభాకర్, ఉదయ్ ఎన్వీరాన్ మెంట్ రూరల్ డెవలప్ మెంట్ సోసైటీ అధ్యక్షుడు నరశింహులు అన్నారు.



ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా ఉదయ్ ఎన్వీరాన్ మెంట్ రూరల్ డెవలప్ మెంట్ సోసైటీ అద్వర్యంలో గురువారం పట్టణంలో ని గాంధీ సర్కిల్ నుండి పట్టణ పురవీదుల్లో మెక్కలు నాటుదాం అన్న నినాదాలతో భారీగా ర్యాలీ నిర్వహించారు. వీటితో పాటు మండంలోని జక్కలచేరువు గ్రామంలో యంపిడిఓ ప్రభాకర్, ఏపిఓ రమేష్, టిడిపి నాయకులు ప్రతాప్, యంపిటిసి నారాయణ స్వామి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల అవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గెట్స్ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ విద్యార్థి దశ నుంచే బీజం పాడాలని అకాంక్షించారు. అంతేకాకుండా భూమండలం పై కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రాణవాయువు పెంచేందుకు, వర్షాలు పడేందుకు విపత్తులు సమయంలో చెట్లు ఎంతగానో ఉపయెగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో యన్ జీ వో లు వెంకటేష్, చంద్రశేఖర్, నరేష్, రమేష్ బాలకు, మునిసిపల్ సిబ్బంది, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**గుత్తి, మేజర్ న్యూస్ :** పట్టణంలో తాడిపత్రి రోడ్డు నందు గురువారం లారీ క్రింద పడి కార్తీక (35) అనే యువకుడు మృతి చెందారు. యాడికి కొట్టాల పల్లి కి చెందిన కార్తీక తన స్నేహితుడు తో ద్వీచక్ర వాహనం పై గుత్తి కి వస్తుండగా ఎదురుగా వస్తున్న ద్వీచక్ర వాహనం ఎదురెదురుగా ఢీ కోనడంతో వెనుక వస్తున్న లారీ క్రింద పడటంతో యువకుడు అక్కడిఅక్కడే మృతిచెందారు. ఈ విషయం తేలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలం చేరుకొని పరిశీలించారు. మృతి చేందిన మృతదేహాన్ని పోస్టుమార్ట నిమిత్తం గుత్తి ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. ఈ సంఘటన పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామన్నారు.

## బాల్య వివాహాల నియంత్రణపై అవగాహన

ఉరవకొండ, మేజర్ న్యూస్ : బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, వాటిని నియంత్రించడం మనందరి బాధ్యతగా భావించాలని వైద్యాధికారి డాక్టర్ పావని తెలిపారు. గురువారం మండలం లోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పావని ఆధ్వర్యంలో బాలవివాహాల నిరోధక చట్టం, గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ అమ్మాయిలకు నిర్దేశిత వయస్సు 18 ఏళ్లు నిండాకే పెళ్లిళ్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శేఖర్, వైద్య ఆరోగ్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.




## బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోండి

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు డిఎస్పి శ్రీనివాసులు, గుంతకల్లు వన్ టౌన్ సిఐ మనోహర్, గుంతకల్లు టూ టౌన్ సిఐ మస్తాన్, రూరల్ సీఐ ప్రవీణ్, కసాపురం ఎస్సై వెంకట స్వామి లు కలిసి గుంతకల్లు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు ముస్లిం మత పెద్దలతో మరియు హిందూ మత పెద్దలతో మాట్లాడుతూ శాంతియుతంగా బక్రీద్ పండుగను పురస్కరించుకోవాలని తెలపడం జరిగింది. అదేవిధంగా గోవధ నిషేధ చట్టం గురించి మరియు అనిమల్ ట్రాన్స్పోర్ట్ గూర్చి వివరించడం జరిగింది.



## ఆవులన్న గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** చెట్లు పెంచుదాం ప్రాణవాయువును పొందుదాం, వర్షాదారనికి మూలం చెట్లు, పర్యావరణాన్ని కాపాడుదాం ఆరోగ్యకరం అయినా జీవన శైలిని పొందుదాం అని ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని ఆవులన్న గ్రామ సమీపంలోని చెక్ డ్యాం వద్ద సర్పంచ్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలతో కలిసి మొక్కల నాటి నీరు పోసి వారితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాట్లాడుతూ పర్యావరణం ప్రపంచ మానవ మనుగడకు అతి ముఖ్యం అని, చెట్లను పెంచితే కరువు నెలలో వర్షాలు వచ్చి సస్యశ్యామలం అవుతుందని, ఒక్క చెట్టు తొలగిస్తే వంద మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మొక్కలు నాటి.. సంరక్షణకు బాధ్యత వహిద్దాం

**పచ్చదనంతోనే పర్యావరణ సమతుల్యం**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటికి నీరు పోసి సంరక్షిస్తే రాష్ట్రం హరితవనం అవుతుందని ఎంపీడీవో రవి ప్రసాద్, ఎంపీపీ వెలిగొండ నరసింహులు, పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్, ఏపీవో విమల, తేదేపా నాయకులు ప్యారం కేశవానంద, వార్డు సభ్యులు నిరంజన్ గౌడ్ తెలిపారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మండల పరిషత్ కార్యాలయం, మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం, పట్టణములోని పలుచోట్ల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తెదేపా నాయకులు కలిసి పలు రకాల మొక్కలు నాటి వన మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రవి ప్రసాద్ మాట్లాడుతూ మానవ మనుగడకు చెట్లు చాలా అవసరమని వాటి వల్ల ప్రయోజనాలను ప్రజలు గుర్తించాలని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం పర్యావరణ పరిరక్షణకు అవరోధమని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు స్థానిక చౌడేశ్వరి కాలనీని సందర్శించి అక్కడ పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్, మండల పరిషత్ సిబ్బంది శంకర్, కృష్ణా నాయక్, ఉపాధి సిబ్బంది, పారిశుద్ధ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ
# మొక్కలు నాటుదాం

**-ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారిద్దాం**
**- మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ, ఎంపీడీవో, డాక్టర్ల, టిడిపి నాయకులు**

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప స్థానిక ప్రభుత్వ వైద్యశాల నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవం – 2025 సందర్భంగా ఎంపీపీ పెద్దన్న, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, డాక్టర్లు కార్తీక్ రెడ్డి, ప్రియాంక టిడిపి నాయకులు మల్లికార్జున తదితరులు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం – 2025లో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుదాం, ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారిద్దాం. పచ్చని పుడమిని భావితరాలకు అందిద్దాం అనే నినాదంతో మొక్కలు నాటే కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొని మొక్కలను నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెట్లు పెంచుదాం ప్రాణ వాయువును పొందుదాం, వర్షాధారానికి మూలం చెట్లు పర్యావరణాన్ని కాపాడుదాం ఆరోగ్యకరమైన జీవన శైలిని పొందుదాం, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, మండలంలో విస్తృతంగా మొక్కల పెంపకం చేపట్టాలని, విరవిరుగా మొక్కలు నాటుదాం, ప్రతి ఇల్లు, ప్రతి ఊరు పచ్చదనంతో సింగారిద్దామని, పిలుపునిచ్చారు. అనంతరం అక్కడికి వచ్చిన నాయకులు అధికారులు ఆంధ్రప్రదేశ్ ను పచ్చని తోరణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో మురళి కృష్ణ, వైద్యశాల సిబ్బంది విజయ్ కుమార్, నారాయణమ్మ, రాంబాబు, టెక్నికల్ అసిస్టెంట్ అవినాష్ టిడిపి నాయకులు బాలాజీ, వన్నూరు స్వామి, అనిల్ కుమార్, చంద్ర, అంగడి శ్రీరాములు, బైనే నారాయణస్వామి, చంద్ర ఫీల్డ్ అసిస్టెంట్లు శివ, నోమేష్, ఎర్రి స్వామి వైద్యశాల సిబ్బంది కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు జూనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్ ఆవరణంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా జూనియర్ జడ్జి మంజుల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్. కృష్ణారెడ్డి బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాదులు యునస్ అహ్మద్, వెంకట్ నాయుడు ఆర్. బడేసాబ్, సి గోపాల్ కృష్ణ, రజబ్ వలి, కోర్టు సూపరింటెండెంట్ కిరణ్, బార్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి తిమ్మప్ప, ఉపాధ్యక్షులు వెంకటేశులు, వి నాగరాజు, న్యాయవాదులు మరియు కోర్టు సిబ్బంది పర్యావరణ దినోత్సవాన్ని మొక్కలు నాటి ఘనంగా జరుపుకున్నారు.



## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిది అని నక్కలపల్లి సర్పంచ్ రామిరెడ్డి పంచాయతీ కార్యదర్శి శ్రీరాములు, టిడిపి నాయకులు వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో చెత్తతో సంపాద కేంద్రం వద్ద గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరిది బాధ్యత అని ప్రతిజ్ఞ చేశారు. మొక్కలు నాటితే కాలుష్యం దూరమై మంచి గాలి రావడంతో ఆరోగ్యంగా ఉంటారని, ప్రతి ఒక్కరు కూడా ఇండ్ల ముందర మొక్కలు నాటుకుంటే మంచి గాలి పీల్చడం వల్ల ఎలాంటి రోగాల బారిన పడకుండా ఎంతో ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.



## హెచ్ఎల్సి డిఈని కలిసిన టిడిపి నాయకులు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ హెచ్ ఎల్ సి నూతన డీఈ గా దివాకర్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. టిడిపి నాయకులు కన్వీనర్ లాలెప్ప చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్, మాజీ అధ్యక్షులు చంద్రశేఖర్ గుప్తా, క్లస్టర్ ఇంచార్జ్ చాంద్ భాష, మాజీ ఎంపీపీ కవిటు మాబు, క్రాసింగ్ ఆది పాల్గొని నూతన డిఈ దివాకర్ రెడ్డికి శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్ మాట్లాడుతూ హెచ్ ఎల్ సి ఆయకట్ట కింద ఉన్న రైతుల సమస్యలను వెంటనే స్పందించి పరిష్కరించాలని కోరారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించండి

**మండల విద్యాశాఖ అధికారి మహమ్మద్ గౌస్**

కూడేరు మేజర్ న్యూస్ కూడేరు మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులకు గురువారం ఒకరోజు మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మహమ్మద్ గౌస్,సాయి కృష్ణ మాట్లాడుతూ..పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు సక్రమంగా నిర్వహించాలని తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండలంలోని వంటవాళ్లు , సహాయకులు మరియు ఎం ఆర్ సి సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## మొక్కలను పెంచుదాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం

### – రుద్రంపేట పంచాయితీ కార్యదర్శి యూ. హిదయతుల్లా



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ మొక్కలను విరివిగా పెంచడం ద్వారా పర్యావరణం కలుషితం కాకుండా కాపాడుకోవచ్చునని అనంతపురం అర్బన్ పరిధిలోని రుద్రంపేట పంచాయితీ కార్యదర్శి యూ. హిదయతుల్లా పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణాన్ని దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం రుద్రంపేట సచివాలయంలో ఆయన సచివాలయ సిబ్బందితో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి హిదయతుల్లా మాట్లాడుతూ మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో... వాటిని సంరక్షించడం కూడా అంతే ముఖ్యమని, పంచాయతీ లో ప్రతి ఒక్కరు తమ ఇంటి ముందు మొక్కలను పెంచి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు.

## వేసవి శిక్షణా తరగతులు ముగింపు



చిలమతూరు, మేజర్ న్యూస్:మండల కేంద్రంలోని శాఖా గ్రంధాలయం నందు వేసవి శిక్షణా తరగతులు ఏప్రిల్ 28 వ తేదీ నుండి 45 రోజులుగా నిర్వహించారు. గురువారం ముగింపు సందర్భంగా గ్రంథాలయాధికారి ఆర్. మల్లికార్జున ఆధ్వర్యంలో స్థానిక గ్రంథాలయము నందు ముగింపు సమావేశం ఏర్పాటు చేశారు. ముగింపు సమావేశానికి ముఖ్య అతిథులుగా కె.అతావుల్లా, డ్రాయింగ్ మాస్టర్ వేణుగోపాల్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు చిన్నతనము నుండి గ్రంథాలయం మునకు వచ్చి పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని తెలిపారు. అనంతరం వేసవి శిక్షణా తరగతుల లో నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు ప్రముఖులచే బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. పిల్లలకు బిస్కెట్స్ పంచడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఆర్. మల్లికార్జున విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయులు, పాఠకులు, ప్రజలు పాల్గొన్నారు .

## మొక్కల పెంపకంతోనే జీవకోటి మనుగడ



రాప్తాడు మేజర్ న్యూస్ : మొక్కల పెంపకంతోనే జీవకోటి మనుగడ సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటిన సంరక్షించాలని సర్పంచ్ శశికళ ,మండల కన్వీనర్ పంపు కొండప్ప ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు అన్నారు . గురువారం ప్రసన్నయ్యపల్లి పంచాయతీలోని అయ్యవారిపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సిబ్బందిచే ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా ముందుగా అధికారులు , ప్రజాప్రతినిధులు మొక్కలు నాటారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు . ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఉప్పర శ్రీనివాసులు , సూరి , శివ పాల్గొన్నారు.

## నీటి తొట్టెలో పడి బాలుడు మృతి



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : పెద్దవడుగూరు మండలంలోని చిత్రచేడు గ్రామానికి చెందిన నంద, అరుణ దంపతుల కుమారుడు చరణ్ దీపు రెండేళ్ల చిన్నారి బాలుడు గురువారం నీటి తొట్టెలో పడి మృతి చెందాడు. వారి ఇంటి ఆవరణంలో ఆటలాడుకుంటున్న బాలుడు చరణ్ దీపు అకస్మాత్తుగా అక్కడే ఉన్న నీటి తొట్టెలు పడ్డాడు ఇది గమనించని తల్లిదండ్రులు బాలుడు అపస్మార్క స్థితిలోకి పడిపోయాడు. అనంతరం కనుగొన్న దంపతులు అతని చికిత్స కోసం పెద్దవడుగూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అప్పటికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ దంపతులకు ఈ కుమారుడు రెండో సంతానం కుమారుడు ఇలా నీటి తొట్టిలో పడి మరణించడంతో తల్లి అరుణ రోధించ సాగింది ఈ క్రమంలో ఆమె సొమ్మసిల్లి పడిపోగా అక్కడే వైద్య సిబ్బంది చికిత్సలు నిర్వహించి తెరుకునేలా చేశారు

## నిత్యజీవితంలో యోగా అలవాటు చేసుకోవాలి



హిందూపురం మేజర్ న్యూస్: యోగాంధ్ర లో భాగంగా మాసోత్సవం 14 వ రోజు సూగూరు ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద గురువారం శ్రీ వివేకానంద యోగ థెరపీ కేంద్రము వారు యోగాసనాలు వేయడం జరిగింది. కేంద్రము సెక్రటరీ బదరీ నారాయణ ఇంటర్నేషనల్ యోగ డే రోజు హిందూపురం నందు 10,000 మంది తో యోగాసనాలు చేయిస్తామని తెలియజేశారు. పుట్టపర్తి జిల్లా కేంద్రంలో యోగాసనాలు పోటీలలో పాల్గొను వారు పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఈ సందర్భంగా వివేకానంద యోగా తెరపి నిర్వాహకులు మాట్లాడుతూ యోగా తోనే మానసిక ప్రశాంతత ,ఉల్లాసం, లభిస్తాయని తెలియజేశారు, .ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సత్యనారాయణ, కరే రమేష్,వెంకటేష్ బాబు, కార్యదర్శి సదానంద ,దేవాంగం శంకరప్ప, లోకేష్, హెూమ వెంకటేష్, రాజశేఖర్ యోగసాధకులు పాల్గొన్నారు.





గతేడాది ట్రిల్లిస్ పాఠశాలలో అక్రమంగా విక్రయిస్తున్న పుస్తకాలను పరిశీలించి గదిని సీజ్ చేసిన డిప్యూటీ డిఇఓ శ్రీనివాసరావు, చిత్రంలో ఏబీవీపీ నాయకులు

# విద్యా హక్కు చట్టానికి ట్రిల్లిస్ తూట్లు..

- ఎక్కడా కానరాని ఫీజుల పట్టిక.. – ఇక్కడ ఏమాత్రం బేరాలు లేవమ్మా..
- పుస్తకాలు విక్రయిస్తున్నారని గతేడాది సీజ్ చేసినా బుద్ధిరాని వైనం..
- ఆన్లైన్ ద్వారా అనుమతి లేని ఐసీఎస్ఈ పుస్తకాలు విక్రయం
- చోద్యం చూస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు...
- ఎవరి మామూలు వాళ్లకు అందితే ఇంతేనేమో..!!?



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ట్రిల్లిస్..** ఇప్పుడు ఈ విద్యా సమస్థ అనంతపురం జిల్లాలో కార్పొరేట్ విద్యాసంస్థలను తలదన్నేలా ఫీజులను దండుకుంటోంది. ఫీజుల విషయంలో తల్లిదండ్రులు ఏమాత్రం రాయితీ అడిగినా.. ఇక్కడ ఏమాత్రం బేరాలు లేవమ్మా అంటూ నిష్టూరంగానే చెబుతున్నారు. తమ విద్య సంస్థలో చేరితే ఫారెన్ కోలాబరేషన్ కరికులం బోధిస్తామని బోగస్ ప్రచారం చేసుకుంటూ ఈ విద్యాసంస్థలో చదవడం ఓ స్టేటస్ సింబల్ అన్న కలరింగ్ ఇస్తూ అబోవ్ మిడిల్ క్లాస్ తల్లిదండ్రులకు ఎర వేస్తున్నారు. తమ పిల్లలు బాగా చదవాలన్న తల్లిదండ్రుల కలలే కాసుల రాబడిగా దండుకుంటోంది ఈ విద్యా సంస్థ. ప్రీ ప్రైమరీ తరగతులు కూడా 50 వేల నుంచి ఫీజులు మొదలుపెట్టే ఈ విద్యా సంస్థ హై స్కూల్ విషయానికి వచ్చేసరికి అది లక్షలు దాటిస్తోంది. ఇక రెసిడెన్షియల్ వసూళ్ల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అయితే ఈ **రెసిడెన్షియల్ అంశం గురించి సవివరంగా ప్రత్యేక కథనంలో వివరిస్తాం.** ఈ ట్రిల్లిస్ విద్యా సంస్థ విద్యా హక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ.. పుస్తకాలను పాఠశాలలోనే అధిక ధరలకు విక్రయిస్తుండడంతో గతేడాది విద్యార్థి సంఘాల ఆందోళనలతో డిప్యూటీ డిఇఓ శ్రీనివాసరావు ఈ పాఠశాలలో పుస్తకాలను విక్రయిస్తున్న గదిని సీజ్ చేశారు. **ఇప్పటికీ అశోక్ నగర్ లోని ట్రిల్లిస్ పాఠశాలలో ఆ గది తాళం వేసే ఉంటుంది.** అధికారులు వచ్చి విద్య హక్కు చట్టాన్ని అతిక్రమించావని సీజ్ చేసిన బుద్ధి రాలేదు. ఇప్పుడు తెలివి మీరిపోయి స్టేట్ సిలబస్ పాఠ్యపుస్తకాలు మీరు ఎక్కడ కొన్న పరవాలేదు.. ఐసిఎస్ఈ సిలబస్ పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్కులు, నోటు పుస్తకాలు మాత్రం మావద్దే కొనాలని మార్కెట్ ధరకు మూడింతలు పెంచి ఆన్లైన్ ద్వారా విక్రయిస్తుండడం గమనార్హం. అనుమతులు లేని కరికులం బోధించడమే కాకుండా ఆ సిలబస్ పుస్తకాలను అత్యధిక ధరలకు విక్రయిస్తూ... ఫీజుల రూపంలో తల్లిదండ్రులను దండుకుంటున్న ఈ విద్యా సంస్థ ఆగడాలను జిల్లా విద్యాశాఖ అధికారులు అడ్డుకోకపోగా చోద్యం చూస్తుండడం గ్రహనీయం. అయితే ఎవరి మామూలు వాళ్లకు అందితే ఇంతేనేమో అన్న అపవాదు కూడా జిల్లా విద్యాశాఖ అధికారులపై ఉన్నప్పటికీ... తాము ఏ క్షణానైనా ఆకస్మిక తనిఖీల ద్వారా ఇలాంటి విద్యాసంస్థల భరతం పడతామని ఆఫ్ ది రికార్డ్ గా చెప్పడం కోసమెరుపు.

# రెసిడెన్సిలోనూ దోపిడీ పర్వం..

**మొదటి పేజీ తరువాయి**

కాకతీయ విద్యాసంస్థల యాజమాన్యం దెబ్బకు అధిక వడ్డీలకు అప్పుల పాలవుతున్నారు.

చోద్యం చూస్తున్న విద్యాశాఖ అధికారులు..

ధర్మవరం కాకతీయ విద్యాసంస్థల్లో విద్యాహక్కు చట్టం ఎక్కడ అమలయ్యే పరిస్థితి లేదు. ఫీజుల పట్టిక మొదలు రెసిడెన్సి వరకు ఎక్కడ అలాంటి ఛాయలు కూడా కనిపించవు. సీబీఎస్ఈ సిలబస్ పేరిట వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్న ఇక్కడి విద్యాశాఖ అధికారులు మాత్రం తేలు కుట్టిన దొంగల్లా ఎందుకు గమ్మును ఉంటున్నారో అర్థం కావడం లేదు. జూలు విదిల్చి విద్యాహక్కు చట్టానికి పాతరేస్తున్న కాకతీయ వంటి విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటే ధర్మవరం పట్టణంలో ఇదే బాటలో పయనిస్తున్న మరికొన్ని విద్యాసంస్థలు చెప్పకనే దారికొస్తాయి అనడంలో అతిశయోక్తి లేదు. మరి ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందిస్తారా..?






## వంద బారికేడ్లను బహుకరించిన కిమ్స్ సవీర ఆస్పత్రి



అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురం పోలీస్ విభాగానికి కిమ్స్ సవీర ఆస్పత్రి 100 బారికేడ్లను అందజేసింది. గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ బారికేడ్లను జిల్లా ఎస్పీ పి. జగదీష్ కు అందజేసినట్లు కిమ్స్ సవీర ఆస్పత్రి సీఓఓ సిద్దారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి. జగదీష్ మాట్లాడుతూ అనంతపురం పట్టణం మీదుగా, జాతీయ రహదారి వెళ్తుంది, అలాగే పట్టణంలో అనేక ప్రాంతాల్లో ట్రాఫిక్ కంట్రోల్ చేయడానికి, ప్రమాదాలను తగ్గించడానికి బారికేడ్లు ఎంతగానే ఉపయోగపడతాయన్నారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ఈ వంద బారికేడ్లను అందించినందుకు కిమ్స్ సవీర ఆస్పత్రి యాజమాన్యంకు అభినందనలు తెలియజేశారు.

## మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి : ఎస్పీ



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని, జిల్లా ఎస్పీ వి.రత్న తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణంలో జిల్లా ఎస్పీ మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మొక్కలను నాటారు. నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో ఎస్పీ ఆద్వర్యంలో ఏఆర్ పోలీస్ అధికారులు సిబ్బంది మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..భవిష్యత్తు తరాలకు కాలుష్య రహిత వాతావరణం అందించాలని, రాష్ట్రంలో వాయు కాలుష్యాన్ని తగ్గించాలని లక్ష్యంతో జరుగుతున్న ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ కోసం జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ ,పోలీస్ స్టేషన్లు, ఆఫీసులలో మొక్కలు నాటాలని ఎస్పీ, అధికారులకు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి, శ్రీనివాసులు, ఎస్బి సిఐ, బాలసుబ్రహ్మణ్యంరెడ్డి,ఆర్, ఐ లు వలి, మహేష్, డిసీ ఆర్ బి సీఐ శ్రీనివాసులు సోషల్ మీడియా ఎస్ఐ ముని ప్రతాప్, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలి

### – ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



నార్పల మేజర్ న్యూస్: మండలంలోని గూగూడు గ్రామంలో జరుగబోవు గూగూడు కుల్లాయి స్వామివారి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్ల పై ఆర్.డి.ఓ. కేశవనాయుడు , డి.యస్.పి. వెంకటేశ్వర్లు తో కలిసి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ జిల్లా,మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. అలాగే బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలలో పాల్గొను భక్తులకు అవసరమైన తాగునీరు, మొబైల్ టాయిలెట్స్, విద్యుత్ వీధి దీపాలు, ఏర్పాట్లు తగ్గట్టుగా ఉండేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే బ్రహ్మోత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలకు శాంతి భద్రతల లో అసౌకర్యానికి గురి గాకుండా అధిక సంఖ్యలో పోలీసు సిబ్బంది ని కేటాయించాలని పేర్కొన్నారు.

## పురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అశ్వర్థ నారాయణ రెడ్డి



హిందూపురం మేజర్ న్యూస్:– హిందూపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ సభ్యుల గురువారం బాధ్యతలను చేపట్టారు. అధ్యక్షులుగా మణే సముద్రం అశ్వర్థ నారాయణరెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఆయన ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూపురం మార్కెట్ యార్డ్ అంటే రాయలసీమలోని ఎంతో పేరు ఉన్నదని ఈ మార్కెట్ అభివృద్ధికి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఎంతో కృషి చేస్తారన్నారు.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు, దళారుల చేతిలో రైతులు మోసపోకుండా తెలుగుదేశం పార్టీ ప్రత్యేక చొరవ తీసుకుంటుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునిసిపల్ చైర్మన్ రమేష్, టిడిపి జిల్లా అధ్యక్షులు వడ్డే అంజినప్ప, పొలిటికల్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బాలకృష్ణ సహాయ కార్యదర్శులు వీరయ్య, బాలాజీ, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బేవిన హళ్లి ఆనంద్, మున్సిపల్ చైర్మన్ డి. ఈ. రమేష్ కుమార్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ జె.వి అనిల్ కుమార్, సీనియర్ నాయకులు గ్రీన్ పార్క్ నాగరాజు, పూలు కుంట సర్పంచ్ నాగరాజు, హిందూపురం కౌన్సిలర్స్ సతీష్ కుమార్ ,టిడిపి నాయకులు సుమోసిన, దుర్గా నవీన్, టిడిపి లీగల్ సెల్ న్యాయవాది శివశంకర్ స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి నీటి చుక్కను సద్వినియోగ పరుచుకోవాలి

### – ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : చెట్లను పెంచి పర్యావరణాన్ని పరిరక్షించుకోవడంతోపాటు వర్షాలు సమృద్ధిగా పడేందుకు అవకాశం ఉందని అందుచేత చెట్లను విరివిగా పెంచాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎద్దుల కొండ ప్రాంతంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి జిల్లా కలెక్టర్ చేతన్ జిల్లా డివిజన్ అధికారులు సత్యసాయి బాబా సేవాదళ్ సభ్యులు పాల్గొని మొక్కలు నాటి పర్యావరణ ప్రాధాన్యత గురించి భావితరాలకు చెట్లు ఆవశ్యకత గురించి వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చేతన్ అందరి చేత పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు పర్యావరణాన్ని కాపాడుకుందాం అని ఇది ప్రతి ఒక్క పౌరుడి బాధ్యతని ప్రతి నీటి బొట్టును ఆధా చేసుకుందామని ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిషేధిద్దామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా పుట్టపర్తి లోని ఎద్దుల కొండలో మొక్కలు నాటామని పర్యావరణాన్ని రక్షించే ఈ బృహత్తర కార్యక్రమంలో నేను పాల్గొనడం చాలా ఆనందాన్ని ఇస్తుందని. చెట్లు మానవ జీవన మనుగడకు ఎంతో ఉపయోగపడతాయని. ప్రతి ఒక్కరూ విధిగా చెట్లను నాటి మరొకరికి ఆదర్శంగా నిలచి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరుపై ఉందని తెలిపారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వంటి వస్తువులను పూర్తిగా నిషేధించాలని. అంతేకాకుండా వర్షాలు సమృద్ధిగా కురవాలన్న కాలుష్యాన్ని నివారించి ఆరోగ్యపరమైన ఆక్సిజన్ మానవ జీవన మనుగడకు అందించాలన్న చెట్లు ఎంతో అవసరం అని అటువంటి చెట్లను నరకకుండా అటవీ సంపదను కాపాడుకొని భావితరాలకు మనం బాసటగా నిలుస్తూ. చెట్ల యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రతి నీటి చుక్క కూడా వృధా చేయకుండా కాపాడుకుందామని ఆమె కోరారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, తో పాటు శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ చేతన్, ఆర్డీవో సువర్ణ, డీఎస్పీ విజయ్ కుమార్, సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, జిల్లా అధికార యంత్రాంగం, అటవీ శాఖ అధికారులు,ఒకసారి సేవాదళ్ సభ్యులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని చెట్లను నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చిలమత్తూరు మండల టిడిపి నూతన కన్వీనర్‌గా శ్రీనివాసులు



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండల తెలుగుదేశం పార్టీ నూతన కన్వీనర్ గా పార్టీ అధిష్టానం ఎగువింటి శ్రీనివాసులను నియమించింది. ఎట్టకేలకు పార్టీ అధిష్టానం బీసీలకు అవకాశాన్ని కల్పిస్తూ నవతరానికి నాంది పలికింది. మంచి విద్యావంతున్ని, అందరినీ కలుపుకొని పోయే స్వభావం ఉన్నటువంటి వ్యక్తిని మండల కన్వీనర్ గా ఎంపిక చేయడంతో చిలమత్తూరు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎగువింటి శ్రీనివా సులు మండలంలో టిడిపి పార్టీ అభివృ ద్ధికి ఎంతగానో కృషి చేస్తూ, క్రమశిక్షణతో పార్టీలో ఎంతో కాలం నుంచి పనిచేస్తు న్నారని, మండలంలో అతనికి మంచి గుర్తిం పు ఉందని గుర్తించిన పార్టీ అధిష్టానం, నియోజకవర్గ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులు సీనియర్ కార్యకర్తలు కలిసి కట్టుగా వీరి కోరికల మేరకు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కులం కుశంగా పరిశీలన చేసి పార్టీకి విధేయుడు అని గుర్తించి ఆయనను చిలమత్తూరు మండలం కన్వీనర్ గా శ్రీనివాసులును చేశారు. అతడు గతంలో తెలుగుదేశం పార్టీ తరఫున బెంగ ళూరు టిడిపి ఫోరం బ్రింగ్ బాబు బ్యాక్, సిబిఎన్ ఆర్మీలో పని చేస్తూ పార్టీ అభివృద్ధి కోసం ఎంతోగాన కష్టపడ్డాడు. అనంతరం ఆయన తెలుగు యువత కార్య నిర్వహక కార్యదర్శిగా కూడా పనిచేసి ప్రస్తుతం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిగా తెలుగు యువత లో పనిచే స్తున్నారు. తరుణంలో ఆయన పార్టీనీ అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి ఎంతో గాను తన శాయ శక్తుల కృషి చేస్తూ పార్టీని మండలంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నటువంటి ఎగువింటి శ్రీనివాసు లకు మండల కన్వీనర్ గా మరియు కో ఆర్డినే టర్ గా రంగారెడ్డిని నియమించడం జరిగింది. మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్య కర్తలు చిలమత్తూరు బస్టాండ్ ఆవరణం లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద చేరుకొని బాణ సంచల పేల్చి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమా లలు వేసి, కేక్ కట్ చేసుకుని మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు మండల కన్వీనర్ ఎగువింటి శ్రీనివాసు లు,లక్ష్మీనారాయణ యాదవ్, గౌరీ శంకర్, శ్రీదేవి ఎస్సీ కార్పొ రేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, మండల తెలుగు రైతు సంఘం అధ్యక్షులు వివిఎన్ గంగప్ప, పందిపర్తి గంగాధర్, మం డలంలోని టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాలుష్య రహిత సమాజాన్ని తయారు చేద్దాం



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : ప్రకృతిని ప్రేమిద్దాం పర్యావరణ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేద్దాం.. ప్లాసిక్ వినియోగాన్ని అడ్డుకుందాం...మొక్కలు నాటి ప్రకృతి విపత్తులు రాకుండా మనల్ని మనం కాపాడుకొందామని పలువురు అధికారులు పిలుపునిచ్చారు. గురువారం పెద్దవడుగూరు గ్రామంలో సుమంత్ ఎన్విరాన్మెంటల్ రూరల్ అగ్రికల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి, ఎంపీడీవో బారె సాహెబ్, ఎస్సై .ఆంజనేయులు, వెలుగు ఏపీఎం ఖలీల్, జాతీయ ఉపాధి పథకం ఏ పి డి..పుల్లారెడ్డి, ఐసీడిఎస్. సూపర్వైజర్ వెంకటలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్త్రీశక్తిభవనం, అంగన్వాడి కేంద్రాల వద్ద సుమారు వందమొక్కలు నాటించి ప్రధాన వీధుల వెంట ర్యాలీప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో ఉపాధిహామి పథకం ఇన్చార్జ్ ఏపీవో విజయ్, సుమంత్ ఎన్విరాన్మెంట్ సొసైటీ నిర్వహకులు రామాంజనేయులు, ఆదర్శ మండల సమాఖ్య ప్రధాన కార్యదర్శి సుజాత, ఉపాధిహామి పథకం క్షేత్రస్థాయి సహాయకులు శ్రీనివాసులు, జనచైతన్య, వివేకనంద సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే పల్లెనిద్ర : ఎమ్మెల్యే

రొళ్ల మేజర్ న్యూస్:సత్య సాయి జిల్లా మడకశిర నియోజకవర్గం లో ఎమ్మెల్యే ఎంస్, రాజు పల్లె నిద్ర నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రజలతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నాడు..ఈ సందర్భంగా.. ఆయన మాట్లాడుతూ.. అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజల వద్దకే వెళ్లి సమస్యలను తెలుసుకోవాలని అన్నారు.మరియు గ్రామాలలో గొడవలు గాని కక్షలు లాంటివి పెట్టుకోకుండా అందరు కలిసిమెలిసి ఉంటూ గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతు యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటు గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని ఎలాంటి సమస్యలను ఉన్న మా దృష్టికి తీసుకురండి ప్రజా సమస్యలు తెలుసుకొని వాటికి పరిష్కారం చూపడానికే పల్లెనిద్ర కార్యక్రమం చేపడుతున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తో పాటు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### చెట్లను కాపాడుకోకపోతే..

# స్వచ్ఛమైన గాలిని కూడా కొనే పరిస్థితి వస్తుంది

**-ఎంపీడీఓ కార్యాలయంలో మొక్కలు నాటిన శ్రీరామ్**

**ధర్మవరం మేజర్ న్యూస్:** మొక్కలు విరివిగా నాటి..వాటిని మనం కాపాడుకోకపోతే.. రేపు స్వచ్ఛమైన గాలిని కూడా డబ్బు పెట్టి కొనే పరిస్థితి వస్తుందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎంపీడీఓ, ఇతర అధికారులు, సిబ్బంది, టీడీపీ నాయకులతో కలిసి ఆయన మొక్కలు నాటి.. నీరు పోశారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ కరోనా సమయంలో ఆక్సిజన్ ఎంత కొరత ఏర్పడిందో మనందరికీ తెలుసన్నారు. మరోసారి అలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే.. ఎక్కడ చిన్న స్థలం ఉన్నా అక్కడ మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలన్నారు. మరోవైపు ధర్మవరం మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లతో



శ్రీరామ్ సమావేశమయ్యారు. ఇటీవల జరిగిన పనులు.. కొన్ని ఫిర్యాదులపై చర్చించారు. ఎక్కడ ఎలాంటి అక్రమాలు జరిగినా.. ఈ ప్రభుత్వం ఉపేక్షించే పరిస్థితి ఉండదని శ్రీరామ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేణుగోపాల్ రెడ్డి, టిడిపి నాయకులు మహేష్ చౌదరి, కొత్తపేట ఆది, పోతుకుంట లక్ష్మన్న, చిగిచెర్ల రాఘవరెడ్డి, చిగిచెర్ల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలను పెంచి పర్యావరణాన్ని కాపాడుకుందాం

**-మంత్రి నియోజకవర్గ ఇన్ఛార్జి హరీష్ బాబు పిలుపు**

ధర్మవరం మేజర్ న్యూస్: విస్తృతంగా మొక్కలను పెంచి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని మంత్రి నియోజక వర్గ ఇన్చార్జి హరీష్ బాబు పిలుపునిచ్చారు. పంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపుమేరకు, ధర్మవరం పట్టణంలో మొక్కల నాటింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తో కలసి మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపుమేరకు అమ్మ పేరుతో ఓ మొక్క అనే జూన్ 5 నుంచి ఆగస్టు 15వ తేదీ వరకు ప్రతి ఒక్కరూ తల్లిదండ్రుల పేరుతో కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాలని ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు,



శాంసన్, కేశవ, వీరేష్, మున్సిపల్ మహిళా అధికారులు, జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్, ధర్మవరం పట్టణ అధ్యక్షులు చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేష్, బిజెపి మహిళా నాయకురాలు రాధమ్మ, మహాలక్ష్మి, మైనార్టీ నాయకులు నబి రసూల్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు



**రాప్తాడు మేజర్ న్యూస్ :** గ్రంథాలయాలు విజ్ఞాన భాండారాలు అని ప్రతి ఒక్కరూ గ్రం థాలయాలకు వెళ్లి విజ్ఞా నాన్ని పెంపొం దించు కోవాలని గ్రంథాల యాలను సద్వినియోగం చేసుకోవాలని పాఠకులకు సర్పంచ్ సాకే తిరుపాల్ సూచించారు . గురువారం స్థానిక గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరాలను గ్రంథాలయ అధికారి వీరనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ సాకే తిరుపాల్ హాజరయ్యారు అనంతరం వ్యాసరచన, వకృత్వ ,చిత్రలేఖనం పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు . ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠకులు తదితరులు పాల్గొన్నారు .

## రూరల్ పోలీస్ స్టేషన్లో డిఎస్పి ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం..

**అనంతపురం క్రైమ్.మేజర్ న్యూస్** రాబోయే బక్రీదు పండు గ పురస్కరిం చుకుని ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మత



పెద్దలతో డిఎస్పి వెంకటేశ్వర్లు సీఐ శేఖర్. సమావేశం ఏర్పాటు చేశారు సీఐ శేఖర్ మత పెద్దలకు వివరిస్తూ. గోవధ చేయకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు రూరల్ పరిధిలో మదర్సాలలో గోవధ జరగకుండా చూడాలని తెలియజేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకొని పండుగను జరుపుకోవాలని తెలియ.వారు.

### బక్రీద్ పండుగను ప్రశాంత

## వాతావరణంలో జరుపుకోండి

**- జిల్లా ఎస్పీ పి.జగదీష్**



**అనంతపురం క్రైమ్.మేజర్ న్యూస్** బక్రీద్ పండుగను మత సామరస్యంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్విజ్ఞప్తి చేశారు జిల్లా ఎస్పీ గారి ఆదేశాల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పోలీసులు ఆయా ముస్లిం మత పెద్దలతో ఈరోజు ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ముస్లిం మత పెద్దలతో ముఖాముఖి మాట్లాడారు. ఏవైనా ఇబ్బందులుంటే తెలుసుకుని పరిష్కరించాలనే ఉద్దేశ్యంతోనే ఈ సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు.అనంతపురం జిల్లా... మత సామరస్యానికి ప్రతీక అని, జూన్ 07 వ తేదీ బక్రీద్ పండుగను ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంతోషంగా జరుపుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే వార్తలపై అప్రమత్తంగా ఉండాలని, ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే పోలీస్ అధికారులకు తెలియజేయాలన్నారు. బక్రీదు పండుగను అన్ని మతాల వారు పరస్పరం సహకరించుకొని సోదర భావంతో పండుగను జరుపుకోవాలని సూచించారు. ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని భద్రతా ఏర్పాట్లు చేపట్టామని... ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

## బత్తలపల్లి గ్రంథాలయంలో పుస్తక పఠన కార్యక్రమం విజయవంతం

**బత్తలపల్లి మేజర్ న్యూస్:** శాఖా గ్రంథాలయంలో గురువారం పుస్తక పఠన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం గతంలో చేపట్టిన ముంపు కార్యకమ్రంలో భాగంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని గ్రంథాలయ అధికారిణి బి. రాజేశ్వరి పర్యవేక్షించారు. ఆమె ఆధ్వర్యంలో విద్యార్థులకు దిక్సూచి




మొదలగు కార్యక్రమాలను కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మొత్తం 35 మంది విద్యార్థులు హాజరయ్యారు.పుస్తక పఠన కార్యక్రమం ద్వారా విద్యార్థులలో జ్ఞానాన్ని, సృజనాత్మకతను పెంపొందించడానికి గ్రంథాలయం కృషి చేస్తోందని గ్రంథాలయ అధికారిణి బి. రాజేశ్వరి ఈ సందర్భంగా తెలిపారు.

## కొనసాగుతున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియ...

**- హార్టికల్చర్ అసిస్టెంట్ భరత్**

**రామగిరి మేజర్ న్యూస్** ఖరీఫ్ కాలంలో రైతులకు ప్రతి ఏటా ప్రభుత్వం సబ్సిడీ కింద వేరుశనగ కాయలను పంపిణీ చేస్తుంది. దీనికోసం రైతులు రైతు భరోసా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని హార్టికల్చర్ అసిస్టెంట్ భరత్ పేర్కొన్నారు. రైతు సేవ కేంద్రాలకు



వచ్చే రైతులు ఆధార్ కార్డు, పాస్ బుక్, ఫోన్ నెంబర్ తమ వెంట తీసుకుని రావాలని ఆర్టికల్చర్ అసిస్టెంట్ భరత్ తెలియజేశారు.

## చెట్లు పెంచడం ఎంత కష్టమో తెలుసుకోండి!!..

**ఎంపీడీవో గంగావతి**

**రామగిరి మేజర్ న్యూస్** చెట్లు నరకడం చాలా సులభం అదే పెంచడం చాలా కష్టమని రామగిరి ఎంపీడీవో గంగావతి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రపంచ పర్యావరణ



దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. సచివాలయం ఆవరణంలో మండల టిడిపి నాయకులు సచివాలయ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం అని ప్రతిజ్ఞ చేశారు. అలాగే మండలంలోని కుంటిమద్ది గ్రామంలో కూడా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో మొక్కలు నాటి నినాదాలు చేశారు. అలాగే నసనకోట దుర్గమ్మ సమీపంలో తెలుగు యువత అధ్యక్షులు శ్రీధర్ నాయుడు ,ఉపాధి హామీ శంకర్ మొక్కలు నాటి పర్యావరణం పై ఉన్న ప్రేమను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో రామగిరి డిప్యూటీ ఎంపీడీవో కమలాబాయి, టిడిపి నాయకులు గుర్రం శ్రీనివాసులు కె.విశ్వనాథ్ , సచివాలయ సిబ్బంది కార్మికులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిభిరం ముగింపు కార్యక్రమం

**చెన్నేకొత్తపల్లి మేజర్ న్యూస్** మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయాధికారి జయరాం మాట్లాడుతూ గత 40 రోజుల నుండి విద్యార్థిని విద్యార్థులకు వివిధ అంశాలపైన డ్రాయింగ్ గణితం స్పోకెన్ ఇంగ్లీష్ తెలుగు వ్యాకరణం డాన్స్ మరియు యోగ అవగాహన శిక్షణ వారికీ పుస్తక పఠన చిత్ర లెకణం వ్యాసరచన, మరియు క్విజ్ పోటీలను నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం



జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రంథాల సిబ్బంది నాని స్వామి,నారాయణస్వామి, కొనమ్మ,పాఠకులు పాల్గొన్నారు.

## ఘనంగా పర్యావరణ దినోత్సవం

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ కృష్ణ దేవరాయ జూనియర్ కళాశాల మరియు ఎస్ పి వి ఎం డిగ్రీ కళాశాలల్లో పర్యావరణ దినోత్సవం సందర్భంగా కళాశాలల ప్రిన్సిపల్స్ భక్తవత్సలం విజయలక్ష్మి మరియు ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు ఆజాద్, బాల మోహన్ ల ఆధ్వర్యంలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లచే కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాల్సిన




అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. చెట్లు లేనిదే మానవుని మనుగడ సాధ్యం కాదని కనుక విరివిగా చెట్లను నాటడమే కాక వాటిని సంరక్షణ చేయాలని అలాగే ఉన్న చెట్లను నరకకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు మరియు అధ్యాపకులు అరవింద్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

### – అంగన్వాడి సూపర్వైజర్ శంకరమ్మ.



మడకశిర, మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఆమిదాల గొంది గ్రామపంచాయతీ పరిధిలో గల హెచ్ఆర్ పాలెం గ్రామంలో గురువారం అంగన్వాడి సూపర్వైజర్ శంకరమ్మ ఆధ్వర్యంలో నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం లో భాగంగా మొక్కలను నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా శంకరమ్మ మాట్లాడుతూ, పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని ఆమె తెలిపారు. ప్రతి పౌరుడు మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఆమె తెలిపారు. అనంతరం హెచ్ఆర్ పాలెం గ్రామంలోని అంగన్వాడి కేంద్రం వద్ద ఆమె మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీటీడీ కల్యాణ మండపం ప్రారంభోత్సవం

### – హాజరైన మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్ రెడ్డి, వైయస్సార్సిపి రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి



మడకశిర, మేజర్ న్యూస్: మండల పరిధిలోని చందకచర్ల గ్రామ పంచాయతి పరిధిలో గల కొత్తలం గ్రామంలో గురువారం మాజీ జడ్జీ ప్రమీల రెడ్డి, రఘునాథ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మంటపం ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక మాజీ ఎమ్మెల్యే వైటి .ప్రభాకర్ రెడ్డి,వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి .గోవర్ధన్ రెడ్డి నందన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం కళ్యాణ మండపం ప్రారంభోత్సవంలో భాగంగా వేద పండితులు నిర్వహించిన సీతారాముల కళ్యాణ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ రామిరెడ్డి , మాజీ వక్కలిగ కార్పొరేషన్ డైరెక్టర్ నాగరాజు,మడకశిర నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు శేషాద్రి, నాగభూషణరెడ్డి,గోపి,నగేష్, దివాకర్, కొత్తలంనరసింహప్ప, మంజునాథ్. శశిధర్. వార్డ్ మెంబర్లు రమేష్ ,మంజునాథ్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయం నందు గ్రంథాలయాదికారి యస్.మస్తాన్ వలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 33 రోజుల వేసవి విజ్ఞాన శిబిరము (సమ్మర్ క్యాంప్) గురువారంతో ముగిసింది. ముఖ్య అతిథిగా యస్.ఇమామ్ సాబ్ రిటైర్డ్ గ్రంథాలయాధికారి, విధ్యార్థిని, విద్యార్థులచే సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో గ్రంథాలయాలు విజ్ఞాన నిల్వ ఉన్న దేవాలయాలు విధ్యార్థిని, విధ్యార్థులు చిన్న వయసు నుండి వెళ్ళి అక్కడ ఉండే విజ్ఞానాన్ని సముపార్జించుకొని ఉన్నతంగా ఎదగాలని వక్తలు కోనియాడారు. విధ్యార్థిదశలో గ్రాంథాలయములం నావకు చుక్కాని వలే భవిష్యత్తుకు బాటలు వేస్తాయాని గ్రంథాలయాధికారి తెలిపారు. అనంతరం వేసవి విజ్ఞాన శిబిరంలో నిర్వహించిన చిత్రలేఖనం,వకృత్వ,వ్యాసరచన, కథలు చెప్పించడం క్రీడ పోటీలు వంటి మొదలగు పోటీలలో గెలుపొందిన విధ్యార్థిని, విధ్యార్థలకు ముఖ్య అతిథుల చేత బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## మురడి ఆంజనేయ స్వామి కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : దాదాపు 12 ఏళ్లుగా అట్టాసంగా, అర్థాంతరంగా ఆగిపోయిన మురడి ఆంజనేయ స్వామి కళ్యాణ మండపం ఎట్టకేలకు గురువారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు చేతుల మీదుగా ప్రారంభించారు.. ఈ సందర్భంగా తెదేపా నాయకుడు, ఎంపీటీసీ తలారి గంగాధర్ ను ఎమ్మెల్యే అభినందించారు.. ఈ సందర్భంగా ఎన్నో ఏళ్ల కళ నెరవేరిందని మురడి గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం నూతన కళ్యాణ మండపంలో ఉచిత వివాహాలు నిర్వహించారు. నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ముని వేలు, ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి, ఎంపీడీవో దాస నాయక్, డీటి బసవ కుమార్, తెదేపా నాయకులు మాజీ ఆలయ ధర్మకర్త వెంకటరెడ్డి, డీలర్ చన్న వీర, తమ్మేపల్లి జయ రామ, గోపాల్, పరంధామయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటా పర్యటిస్తూ సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే



తలుపుల మేజర్ న్యూస్ :ప్రజా సమస్యలు తెలుసుకుని వారి సమస్యలు పరిష్కారానికి కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మన ఇంటికి మన ఎమ్మెల్యే కార్యక్రమాన్ని చేపట్టారు. అందు లో భాగంగా రెండో రోజు తలుపుల మండలంలోని పెద్దన్నవారిపల్లె పంచాయతీలో కొనసాగించారు. పంచాయతీ పరిధిలోని చిన్నన్నగారి పల్లి, దళితవాడ, కాయలపల్లి గ్రామాలలో మన ఇంటికి మన ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కొనసాగించారు. ఎమ్మెల్యే రాక సందర్భంగా టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెల్లిన ఎమ్మెల్యే ప్రజల సమస్యలను ఆరా తీశారు. సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏడాది కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం తో పాటు ఎమ్మెల్యేగా తాను ఈ సంవత్సర కాలంలో కదిరి నియోజకవర్గం అభివృద్ధికి చేసిన కృషిని సైతం ఎమ్మెల్యే ప్రజలకు వివరిస్తూ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఇంటింటా పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే ప్రజలను ఆప్యాయతతో పలకరిస్తూ కొనసాగించారు. కార్యక్రమంలో టీడీపీ మహిళా నాయకురాలు పర్వీన్ భాను, శంకర్ నాయకులు పాల్గొన్నారు.

## రజక సంఘం చైర్మన్ కలిసిన ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు హసనాపురం చంటి



కదిరి టౌన్, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీకి చెందిన ఆదోని లో నివాసం ఉన్న రజక సంఘం రాష్ట్ర చైర్మన్ సావిత్రమ్మను గురువారం సత్యసాయి జిల్లా భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు హసనాపురం చంటి కలిశారు. సత్యసాయి జిల్లా లో రజక కుటుంబాలను ఆదుకోవాలని, అలాగే దోభీఘాట్ ల నిర్మాణం చేపట్టాలని కోరడం జరిగింది. రజకుల రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న టువంటి చేయూత, అభివృద్ధి కోసం పని చేస్తామని రాష్ట్ర అధ్యక్షులు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బావ ఫక్రుద్దీన్, నల్లచెరువు మండల అధ్యక్షులు వేమ నారాయణ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మన కర్తవ్యం...



నల్లచెరువు, మేజర్ న్యూస్ : పర్యావరణ పరిరక్షణ మన అందరి కర్తవ్యం అని ఎంపీడీఓ రఘు నాథ్ గుప్తా అన్నారు.మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీఓ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. ఇందులో భాగంగా కార్యాలయం పరిసరా ల్లో మొక్కలు నాటి నీరు పోశారు. ఎంపీడీఓ రఘునాథ్ గుప్తా మాట్లాడుతూ పర్యావరణం ప్రతి ఒక్కరు కాపాడుకోవాలని, చెట్లను నాటడం వాటిని సంరక్షించు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటడం అలవాటు చేసుకుని మొక్కలు కాపాడుకునేలా ప్రణాళికలు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపీవో మంజునాథ్, ఏఓ రామ కృష్ణ, ఈసీ సుబ్బారెడ్డి , ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది విశ్వేశ్వర పలువురు పాల్గొన్నారు.

## విత్తన వేరుశనగ కోసం రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

### – వ్యవసాయ అధికారి శ్రీనివాస రెడ్డి



కదిరి, మేజర్ న్యూస్: విత్తన వేరుశనగ కాయలు కావాల్సిన రైతుల పేర్లు మండలంలోని రైతు సేవా కేంద్రాల్లో విత్తన రిజిస్ట్రేషన్ చేసు కోవచ్చని వ్యవసాయ అధికారి డి.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ కు కదిరికి విత్తన వేరుశనగ ప్రభుత్వం కేటాయించింద న్నారు. కే-6, టిసిజీయస్ -1694 రకం విత్తన వేరుశనగ 30 కేజీల బస్తా పూర్తి ధర రూ. 2790 కాగా, 40 శాతం సబ్సిడీ పోనూ రైతు వాటాగా రూ. 1674 లు చెల్లించాలన్నారు. కదిరి లేపాక్షి రకం 30 కేజీల బస్తా పూర్తి ధర రూ.2460 కాగా, సబ్సిడీ పోనూ రైతు వాటా క్రింద రూ.1 476 చెల్లించాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి తెలిపారు.

## చెట్లను పెంచుదాం.. పచ్చదనాన్ని కాపాడుదాం

### – ఎంపీడీవో మునెప్ప



అమడగూరు, మేజర్ న్యూస్: చెట్లను పెంచుదాం.. పచ్చదనాన్ని కాపా డుదామని ఎంపీడీవో మునెప్ప తెలిపారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్స వం సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో ఎంపీడీవో మునెప్ప, సిబ్బందితో కలిసి చెట్లను నాటారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభాకర్ , అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు కళాశాల ఆవరణంలో చెట్లను నాటారు. సచివాల సిబ్బంది ఆయా గ్రామ సచివాలయాలలో చెట్లు నాటి పచ్చద నాన్ని పెంపొందించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మునెప్ప మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మండలం లోని అన్ని గ్రామ సచివాలయాల్లోనూ , ప్రభుత్వ కార్యాలయా వరణంలోనూ చెట్లు నాటమన్నారు. భవిష్యత్తులో పచ్చన చెట్లే భవితకు మార్గ మన్నారు. ఈ కార్య క్రమంలో ఏపీవో మధుసూదన్ రెడ్డి, ఏపిఎం భారతి, పంచాయతీ కార్యదర్శి మమత, ఎంసీఓ ఆదినారాయణ, సచివాల సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



బుక్కపట్నం మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాల బుక్కపట్నం నందు ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యం లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జి ఓబిలేసు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని తెలియజేశారు. ప్రస్తుతం మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అనేక వాహనాల వల్ల కాలుష్యం పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. ప్రతి ఇంటి వద్ద ఒక మొక్కను పెంచాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థుల చేత కళాశాల ఆవరణంలో మొక్కలు నాటించడం జరిగింది. రామాంజనేయులు సాముకోటి శంకర ఉదయ్ విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## లబ్ధిదారులకు రేషన్‌ను అందించిన తెదేపా నేతలు..



రొళ్ల మేజర్ న్యూస్: రొళ్ల మండల పరిధిలో గల కొత్తపాలెం గ్రామంలో గురువారం రోజు రొళ్ల మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు. నూతన రేషన్ షాపును ప్రారంభించి వారి చేతుల మీదుగా కార్డుదారులకు రేషన్ సరుకులను అందించడం జరిగినది ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ..గత ప్రభుత్వ పాలనలో ప్రతి ఇంటికి రేషన్ పంపిణీ కోసం అమలుపరిచిన పథకంలో ప్రజల సొమ్మును దుర్వినియోగం చేశారని అలాంటి చర్యను నివారించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు రేషన్ దుకాణాల వద్ద రేషన్ సరుకులను అందించే విధంగా కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చెట్లు నరకడం సులభం.. అదే పెంచడం ఎంత కష్టమో తెలుసుకోండి

**- ఇష్టానుసారంగా చెట్లు కొట్టే విధానం మారాలి - ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**- పంపనూరు నగరవనంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే, కలెక్టర్ - నాటిన ప్రతి మొక్క.. మహావృక్షంగా మారాలన్న సునీత**

**అనంతపురం మేజర్ న్యూస్ :** చెట్లు నరకడం చాలా తేలికైన పని అని.. అయితే ఒక మొక్కను పెంచి వృక్షంగా మార్చడం ఎంత కష్టమో ?ఒకసారి ఆలోచించుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. ఆత్మకూరు మండలంలోని పంపనూరు నగరవనంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, ఎమ్మెల్యే పరిటాల సునీత, సిఎఫ్ఓ యశోదాబాయి, డిఎఫ్ఓ తదితరులు పాల్గొన్నారు. వనంలో సుమారు 400మొక్కలు నాటి నీరు పోశారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుదాం.. ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారి ద్దాం.. పచ్చని పుడమిని భావితరాలకు అందిద్దాం అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంకల్పంతో రాష్ట్రంలో కోటి మొక్కలు నాటుతున్నట్టు చెప్పారు. అనంతపురం జిల్లాలో 3. 80లక్షలు.. పంపనూరు నగర వనంలో 400



మొక్కలు నాటుతున్నారన్నారు. చిన్న చిన్న మొక్కలు నాటితే అవి పెరిగే సమయంలోనే దెబ్బతింటున్నా యని.. అందుకే ఈ ఏడాది పెద్ద మొక్కలే నాటుతున్నట్టు చెప్పారు. వీటిని సంరక్షించే బాధ్యత అటవీశాఖ సిబ్బందిదేనన్నారు. పీర్ల పండుగ సమయంలో కానీ, విద్యుత్ పోల్స్ కు అడ్డు ఉన్నాయన్న కారణంతో చెట్లు విచ్చలవిడిగా నరుకుతుంటారని.. ఇది సరైంది కాదన్నారు. పీర్ల పండుగకు ఎక్కడైనా తొలగించిన చెట్లను మాత్రమే వినియోగించుకోవా లని.. ఎక్కడా పచ్చని చెట్లను కొట్టవద్దని సూచిం చారు. అలాగే విద్యుత్ శాఖ సిబ్బంది కాస్త మనసు పెడితే పెద్ద వృక్షాలు కొట్టకుండా లైన్లు మార్చవచ్చ న్నారు. దీనిపై విద్యుత్ శాఖ ఎస్ఈ కూడా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్లాస్టిక్ నిర్మూల నకు కూడా ప్రజలంతా తమ వంతుగా బాధ్యత తీసుకోవాలన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో పంపు నూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, లక్ష్మీనరసింహస్వామి క్షేత్రాలకు సమీపంలో ఇలాంటి వనం ఉండాలని భావించామన్నారు. అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో దీనిని ఏర్పాటు చేసి.. పర్యాటక ప్రాంతంగా మార్చామన్నారు. కానీ గత ఐదేళ్లలో ఇది పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. ప్రస్తుతం ఈ పార్కు అభివృద్ధికి ముఖ్యమంత్రి గతంలోనే హామీ ఇచ్చారని.. దీనిపై ఒక నివేదిక ఇవ్వాలని అటవీశాఖ అధికారిణి యశోదాబాయి సూచించారు. ఇక్కడ భక్తులకు, పర్యాటకులకు సౌకర్యవంతంగా ఉండే విధంగా వనాన్ని అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# మెగా డీఎస్సీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు...

**- ఎస్పీ వి.రత్న - పరీక్ష కేంద్రం వద్ద పటిష్ట భద్రత**

**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:** మెగా డీఎస్సీ పరీక్షలు రేపు శుక్రవారం నుండి ప్రారంభం కానుండడంతో పరీక్ష సెంటర్ వద్ద పటిష్టమైన పోలీసు భద్రతాపరమైన ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు జిల్లా ఎస్పీ వి.రత్న తెలిపారు.శ్రీ సత్య సాయి జిల్లాలో మెగా డీఎస్సీ పరీక్షలు రేపు శుక్రవారం నుండి ఈనెల 30 వరకు ఈ పరీక్ష నిర్వహించనున్నారు. ఇందుకోసం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సమీపంలోని బీడిపల్లి వద్ద ఉన్న సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలలో జరుగనున్న మెగా డీఎస్సీ పరీక్ష కేంద్రాన్ని గురువారం జిల్లా ఎస్పీ వి.రత్న, పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ రెవెన్యూ అధికారులతో కలిసి ఏర్పాట్లు సౌకర్యాలను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ మెగాడీఎస్సీ పరీక్షలు నిర్వహిస్తున్నారని ఇందుకోసం తగిన ఏర్పాట్లు సిద్ధం చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు.



ఈ పరీక్ష ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12,గంట వరకు తిరిగి 2,30 నిమిషాల నుండి 5:30 వరకు ఉంటుందన్నారు. మెగా డీఎస్సీ పరీక్ష విధానం కంప్యూటర్ బేస్డ్ విధానంలో జరుగుతుం దన్నారు . పరీక్ష రాసే అభ్యర్థులు సమయంలోపే పరీక్ష కేంద్రంలోకి చేరుకోవాలన్నారు. ప్రతి అభ్యర్థి హాల్ టికెట్ తో రావాలన్నారు.సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వాచ్లు, ఇతర వస్తువులు పరీక్ష హాల్లోకి అనుమతించబోమన్నారు. డిఎఫ్ఎం డి ద్వారా ప్రతి అభ్యర్థిని చెకింగ్ చేయాలన్నారు. పరీక్ష కేంద్రం వద్ద %జజ% కెమరాలు మరియు డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. మెగా డిఎస్సీ పరీక్ష కేంద్రం వద్ద ఒక డిఎస్పి, 12, సిఐలు, ఎస్ఐలతో పాటు, 130 మంది పోలీస్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులను ఏర్పాటు చేశారు.

### ట్రాఫిక్ ఆంక్షలు..

సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నుండి బీడిపల్లి ,బ్రాహ్మణపల్లి వైపు ఎటువంటి వాహనాలను అనుమతించబడవని, ప్రజలు కూడా పరీక్ష జరిగే సమయంలో అటువైపు వెళ్లకూడదన్నారు. కేవలం డీఎస్సీ పరీక్ష రాసే అభ్యర్థులను మాత్రమే అటువైపు అనుమతిస్తారని పోలీసు వారు విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని పోలీసులు తెలియజేశారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు



## పంటల సాగు, పశు పోషణపై రైతులకు అవగాహన

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఆచార్య ఎన్జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం రెడ్డిపల్లి శాస్త్రవేత్తల బృందం గురువారం అనంతపురం రూరల్ మండలం కందుకూరు, ఇటుకలపల్లి గ్రామాలలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కీటక శాస్త్రవేత్త జాహ్నవి మాట్లాడుతూ వేరుసెనగ, కంది, సెనగ, ఐత్తాయి పంటలలో వాటిలో వచ్చే చీడ పీడలు వాటి సస్యరక్షణ, నీటి యాజ మాన్యం గురించి రైతులకు అవగాహన తెలిపారు. కె. చందన మాట్లాడుతూ కెవి కె కేంద్రం అందిస్తున్న సేవలు, విత్తనాల లభ్యత, డ్రోన్ ద్వారా పిచికారి తదితర అంశాలను తెలియజేశారు. పశుపోషణ పరిశోధన స్థానం డా.శ్రీనివాస్ మాట్లాడుతూ పశుపోషణ పరిశోధన స్థానం అందిస్తున్న సేవలు గురించి తెలిపారు. డా. రఘుకరన్ కోళ్ల, పొట్టేల యాజమాన్య పద్ధతులను వివరించారు తెలియచేశారు. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ఉష ఆ శాఖలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను తెలియచేశారు. ఏవో శశికళ మాట్లాడుతూ భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం చేపట్టాలని రైతులకు సూచించారు. అనంతరం ప్రపంచ వాతావరణ దినోత్సవం సందర్భంగా ఆర్.బి.కె కేంద్రంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో టెక్నికల్ వ్యవసాయ అధికారి సాయిలక్ష్మి, ఆత్మ అనురాధ , ఏఈ ఓ బి.మురళీకృష్ణ గారు,ఆర్. ఎస్. కె సిబ్బంది పావని పద్మావతి,హేమ, అపర్ణ, శ్రావణి,నవనీత,వెటర్నరీ అసిస్టెంట్లు మాధవ,నరేష్ ఆ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# విరివిగా మొక్కలు నాటుదాం... పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

**- వనమహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలవ**

రాయదుర్గం, మేజర్ న్యూస్: నియోజకవర్గంలో ఉద్యమంలా మొక్కలు నాటి, పర్యావరణాన్ని పరిరక్షిం చుకుందామని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు వద్ద గురువారం ఆయన మొక్కలు నాటి, వనమహో త్సవానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటి పరిరక్షించాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు, పంచాయితీ రాజ్ పర్యావరణ అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆశయానికి బాసటగా నిలుస్తామన్నారు. రాయదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా ఈ ఏడాది కనీసం లక్ష మొక్కలు నాటించాలనే తలంపుతో ఉన్నట్లు ఆయన తెలిపారు. పట్టణంలో 3వేల మొక్కలు నాటడానికి మున్సిపల్ యంత్రాంగం ఏర్పాట్లు చేయగా, నేడు 170 మొక్కలు నాటినట్లు ఆయన తెలిపారు. 2014%-%19 మధ్యకాలంలో హరిత స్వర్గం పేరుతో



నియోజకవర్గ వ్యాప్తంగా 7.50 లక్షల మొక్కలు నాటినట్లు ఆయన గుర్తుచేశారు. అందులో దాదాపు 65 నుండి 70 శాతం మొక్కలు పెరిగి పెద్దవయ్యాయని తెలిపారు. బీటీపీ రోడ్డు కిరువైపులా పచ్చని చెట్ల మధ్య ప్రయాణించేటప్పుడు ఆహ్లాదకరమైన వాతావరణం మనసుకు హత్తుకునేలా చేస్తుందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. మొక్కలు నాటే ఉద్యమాన్ని పార్టీలకతీతంగా ప్రజాసంఘాలు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు భాగస్వామ్యులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చేర్ పర్సన్ పొరాళు శిల్ప, కమీషనర్ దివాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పసుపులేటి నాగరాజు, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పొరాళు పురుషోత్తం, మాజీ చేనేత డైరెక్టర్ టంకశాల హనుమంతు, కౌన్సిలర్లు ప్రశాంతి, లావణ్య, మాజీ మున్సిపల్ వైస్ చేర్మెన్ కడ్డిపుడి మాబు, మాజీ కౌన్సిలర్ బండి భారతి, నాగరాజు నాయక్, యల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా

**-నూతన విద్యా విధానంపై చర్చ**



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేసేందుకు "నూతన విద్యా విధానం"పై సమగ్ర చర్చ జరిగింది బత్తలపల్లి లో కేంద్రంలో జరిగింది. 2020లో విడుదలైన ఈ విధానం అమలు, ఎదురయ్యే సవాళ్లు, పరిష్కారాలపై విద్యావేత్తలు, నిపుణులు లోతుగా విశ్లేషించారు.
విద్యా రంగంలో సంస్కరణలు తీసుకురావడానికి ఉద్దేశించిన నూతన విద్యా విధానం అమలులో భాగంగా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పెద్దపీట వేయడంపై ప్రధానంగా దృష్టి సారించారు. పాఠ్యప్రణాళికలో మార్పులు, నూతన బోధనా పద్ధతులు, ఉపాధ్యాయ శిక్షణ, మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై చర్చ జరిగింది.ఈ విధానం విద్యార్థుల్లో సృజనాత్మకత, విశ్లేషణాత్మక ఆలోచనలను పెంపొందించే విధంగా రూపొందించబడింది. అదే సమయంలో, " ఫోనిక్స్ గ్లోబల్" అనే సంస్థ విద్యార్థులకు ఆంగ్ల భాషా పరిజ్ఞానాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ సంస్థ ద్వారా అందిస్తున్న కార్యక్రమాలు విద్యార్థుల ఆంగ్ల నైపుణ్యాలను మెరుగుపరచడమే కాకుండా, వారిలో ఆత్మవిశ్వాసాన్ని కూడా పెంపొందిస్తాయి.ఈ చర్చలో విద్యాసంస్థల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని నూతన విద్యా విధానం అమలులో తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశం విద్యార్థుల భవిష్యత్తుకు మరింత భరోసా కల్పిస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో ఎం. లక్ష్మీ నారాయణ, కరస్పాండెంట్, శ్రీ జ్యోతి ఎడ్యుకేషనల్ సొసైటీ, బత్తలపల్లి, జె. సుందరి, కరస్పాండెంట్, విద్యాధరి %జు.వీ%. స్కూల్, బత్తలపల్లి, టి. వెంకట్, హెడ్ మాస్టర్, శ్రీ విజేత (%జు.వీ%.) హైస్కూల్, బత్తలపల్లి, హెడ్ మాస్టర్ కృష్ణ,విజ్ఞాన భారతి విద్యాలయం, బత్తలపల్లి తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వాలు ప్రత్యేక కృషి

**-ఎకో ఫ్రెండ్లీ ఉత్పత్తుల యూనిట్ ప్రారంభంలో హరీష్ బాబు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయని మంత్రి కార్యాలయం ఇన్చార్జి హరీష్ బాబు పేర్కొన్నారు. ధర్మవరం పట్టణంలోని దుర్గమ్మ గుడి సమీపంలో మహిళల సాధికారతను ప్రోత్సహిస్తూ, పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా బీజేపీ నాయకురాలు మణి, నారాయణమ్మ మిత్రబృందం కలిసి ప్రారంభించిన ఒక ప్రత్యేక పర్యావరణహిత ఉత్పత్తుల యూనిట్ ను గురువారం కమిషనర్ ప్రమోద్ కుమార్, మంత్రి కార్యాలయ ఇన్చార్జ్ హరీష్ బాబు ప్రారంభించారు. ఈ యూనిట్ ద్వారా జ్యూట్ బ్యాగులు, వక్కాకు ప్లేట్లు మరియు కప్పులు వంటి పాలిథీన్ కవర్లకు ప్రత్యామ్నాయమైన ఉత్పత్తులను తయారు చేయనున్నారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.. ఈ యూనిట్ ద్వారా ఒకవైపు పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటుగా నిలుస్తూనే, మరోవైపు స్థానిక మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించేలా ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయ న్నారు. ఇది బీజేపీ సూత్రాలైన సబ్‌కే సాత్ సబ్‌కా వికాస్ సబ్‌కా విశ్వాస్ సబ్‌కా ప్రయాస్ కు సమర్పితమైన కార్యక్రమం అని పేర్కొన్నారు. ఈ యూనిట్‌లో ఉపాధి పొందే మహిళలు తమ జీవితాల్లో ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఇది ఒక మైలురాయి కావడం గర్వకారణమని మునిసిపల్ కమిషనర్ తెలిపారు.

## 650-2, సర్వే నెంబర్ లో అక్రమ కట్టడాలను తొలగించాలి..

**అన్యక్రాంతం చేసిన వారిపై 420 కేసులు నమోదు చేయాలి...**
**సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు, రమణ, రవి**



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని చెన్నకేశవపురం నందు 650 - 2 లో అక్రమ కట్టడాలను తొలగించడమే కాకుండా అందుకు కారకులైన వారిపై 420 కేసు నమోదు చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు, ఏఐటీయూసీ నాయకులు రమణ, రవి డిమాండ్ చేశారు. కార్మికులకు పట్టాలు ఇవ్వకుండా అనర్హులైన వారందరికీ పట్టాలు ఇచ్చి అర్హులైన కార్మికుల్ని రోడ్డున పడేశారు. గురువారం మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, డిప్యూటీ తాసిల్దార్ సురేష్ బాబులను వినతి పత్రం సమర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలో 650-2,సర్వే నెంబర్ లో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలని రెవెన్యూ అధికారులను వారి డిమాండ్ చేశారు. ర్యాలీలు, ధర్నాలు,అనేక ఉద్యమాలు చేసిన ఫలితమే ఈరోజు రెవెన్యూ అధికారులు స్పందించి కార్మికుల దగ్గరకు వచ్చి మీ న్యాయమైన డిమాండ్లు నెరవేరుస్తామని, 650-2 సర్వే నెంబర్ లో అనర్హులైన వారి పట్టాలను రద్దుచేసి ఎవరైతే నిజమైన కార్మికులు ఉన్నారో వారికి వెంటనే పట్టాలు మంజూరు చేస్తామని డిప్యూటీ తాసిల్దార్ సురేష్ పేర్కొనడం శుభ పరిణామం అన్నారు. విదంగా రెవిన్యూ అధికారులు విచారణ చేసి 650-2,లో నకిలీ పట్టాలను కూడా రద్దు చేశారని అలాగే అర్హులైన కార్మికుల కి పట్టాలిచ్చి వారికి న్యాయం జరిగే విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ, జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సకల రాజా, ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రీషన్స్ కార్మిక సంఘం అధ్యక్షులు, గోవిందరాజులు, కార్యదర్శి అన్నం లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆంజనేయులు, ఆదినారాయణ, తాజుద్దీన్,రామకృష్ణ, రామసుబ్బయ్య,మసూద్, సురేంద్ర,నాగేంద్ర, చిన్న,జనార్ధన్, వేణుగోపాల్,షెక్షావలి, గౌస్ లాజం, ఓబులేసు,మహిళా సమైక్య నాయకులు లలితమ్మ, లింగమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## గుండువారిపల్లిలో పల్లెనిద్ర



**అమడగూరు, మేజర్ న్యూస్** :మండల పరిధిలోని గుండువారిపల్లి గ్రామంలో ట్రైనీ డిఎస్పి ఉదయపావని ఆధ్వర్యంలో గురు వారం పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా గుండు వారి పల్లి గ్రామంలో గ్రామ స్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రైనీ డిఎస్పి ఉదయపావని మాట్లాడుతూ గ్రామంలో ప్రశాంత జీవనం గడపాలని , చిన్న చిన్న సమస్యలు పెద్దగా చేసుకుని ఘర్షణలకు పాల్పడ కూడదని గ్రామస్తులకు డీఎస్పీ సూచించారు అంతేకాకుండా అమదగూరు మండ లం కర్ణాటక సరిహద్దు మండలం అయినం దున కర్ణాటక మద్యం , మత్తు పదార్థాలైన గుట్కా అరికట్టేందకు మండలంలోని ప్రధాన చెక్కు పోస్టుల్లో నిఘా ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, గౌడ, సిబ్బంది భాస్కర్, రమేష్, గంగాధర్, రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక వ్యవసాయంలో రైతులకు అవగాహన సదస్సు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఆధునిక వ్యవసాయ పద్ధతులలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందడానికి రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలు మంజునాథ్, మాధవి అవగాహన కల్పించారు. తెలిపారు. బుధవారం వానవోలు, వానవోలు తండా గ్రామాలలో రైతు సేవాకేంద్రాల యందు "వికసిత్ కృషి సంకల్ప అభియాన్" కార్యక్రమం నిర్వహించడంలో భాగంగా శాస్త్రవేత్తలు వ్యవసాయంలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం ఎలా సాధించాలి అనే అంశంపై రైతులకు సూచనలు అందజేశారు. పశువులకు వచ్చే వ్యాధులు వాటికి తీసుకోవాల్సిన వైద్య మెలకువలు మరియు దాన వాడకం, పశుగ్రాసం పేపకం గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, నాయకులు, రైతు సేవ కేంద్రం సిబ్బంది, ఏపీసిఎన్ఎఫ్ సబ్యులు పాల్గొనడం జరిగింది.

## చెట్లతోనే మానవాళి మనుగడ



**చెన్నై కొత్తపల్లి, మేజర్ న్యూస్** చెట్లుతోనే మానవళి మనుగడ సాధ్యమని, హరితాంధ్ర ప్రదేశ్ లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటుతున్నామని సీనియర్ నాయకుడు ఎల్ నారాయణ చౌదరి స్పష్టంచేశారు. మొక్కలను నాటడమే కాకుండా వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవంవన మహోత్సవం సందర్భంగా గురువారం పోరం ఫండ్లో రైతు నాగేంద్ర పొలంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో, ఎంపీడీవో, ఏపీఓ లు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఇంటి నుంచే ప్రారంభం కావాలన్నారు. ప్లాస్టిక్ వినియోగానికి అందరూ దూరంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పచ్చని చెట్టుతోనే మానవాళి మనుగడ సాధ్యమని స్పష్టంచేశారు. రాష్ట్రంలో పచ్చదనాన్ని గణనీయంగా పెంచి హరితాంధ్ర ప్రదేశ్ ఆవిష్కరణకు, పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సురేష్ కుమార్, ఎంపీడీవో బాలకృష్ణ, స్పెషల్ ఆఫీసర్ మురళీమోహన్,ఏపీవోలు జయమ్మ, గోవింద్ నాయక్, సికె పల్లి ఫీల్డ్ అసిస్టెంట్ అక్కులప్ప, తదితరులు పాల్గొన్నారు.

## మీ పట్టుదలే మిమ్ములను గెలిపిస్తుంది

**-మహిళ హాకీ క్రీడాకారులకు ఆల్ ది బెస్ట్**
**-మంత్రి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** మీ పట్టుదల మీ కృషి మిమ్ములను గెలిపిస్తుందని భీమవరంలో జరిగే హాకీ క్రీడకు ఎంపికైన మహిళ క్రీడాకారులను మంత్రి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు శుభాకాంక్షలు అందజేశారు. ఈనెల 6వ తేదీ నుంచి 8వ తేదీ వరకు భీమవరం పట్టణంలో జరగబోయే జూనియర్ ఉమెన్ హాకీ ఛాంపియన్‌షిప్ - 2025 రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌కు ఎంపికైన అనంతపురం జిల్లా మహిళా హాకీ జట్టుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన జట్టులోని క్రీడాకారులను ప్రత్యేకంగా సన్మానించి, శాలువాలు కప్పి గౌరవించారు. అనంతరం హరీష్ బాబు మాట్లాడుతూ అనంతపురం జిల్లా నుండి రాష్ట్రస్థాయిలో ప్రాతినిధ్యం వహించబోతున్న యువ మహిళల హాకీ జట్టు పోటీకి వెళ్లడం జిల్లాకు గర్వకారణమాన్నారు. కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో యువ క్రీడాకారులకు మరింత అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

**ఎంపీడీవో రవి ప్రసాద్**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్య తని, ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్య తగా మొక్కలు నాటి, వాటిని సంంక్షించి, అవి వృక్షాలుగా ఎదిగేలా పరిరక్షించాలని ఎంపీడీవో రవి ప్రసాద్ తెలిపారు. మండల పరిధిలోని బూదగవి సూర్య దేవాలయ ఆవరణంలో ఆలయ చైర్మన్ చిత్రగుడి చిరంజీవి, ఉపాధి ఏపీవో విమల, తెదేపా నాయకులతో కలిసి ఎంపీడీవో రవి ప్రసాద్ పర్యావరణ దినోత్సవ సందర్భంగా వన మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో మొక్కలు నాటి వాటికి నీరు పోశారు. సచివాలయ సిబ్బంది ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీరాములు, సచివాలయ సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్ మస్తాన్, వెల్ఫేర్ అసిస్టెంట్ శిల్ప, మహిళా పోలీస్ పుష్పావతి, గ్రామ సర్వేయర్ జాహ్నవి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ హర్ష, వ్యవసాయ నాయకులు షఫీ, ఏఎన్ఎం షబానా, సిహెచ్ఓ ప్రియాంక, ఆశా మంగమ్మ, పశుసంవర్ధక సహాయకులు గురు ప్రసాద్, ఉపాధి సిబ్బంది రవికుమార్, కృష్ణమూర్తి, రామాంజనేయులు, తెదేపా శ్రేణులు పాల్గొన్నారు.

# ఘనంగా వేసవి శిక్షణ శిబిరం ముగింపు సభ



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రంథాలయాలలో ఉచిత వేసవి శిక్షణ శిబిరాల్లో భాగంగా అనంతపురం జిల్లా గుంతకల్లు శాఖా గ్రంథాలయం నందు కూడా ఘనంగా నిర్వహించబడినవి. గుంతకల్లు గ్రంథాలయాధికారి కమ్మన్న వారి ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరం ముగింపు సభ కార్యక్రమం గ్రంథాలయ భవనం నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథి గా డాక్టర్ కే శ్రీధరన్ గిన్నిస్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డు గ్రహిత సుప్రసిద్ధ చిత్రకారుడు, శ్రీ వెంకటేశ్వరరావు, అధ్యాపకులు ఎస్కేపీ జూనియర్ కళాశాల, బి కుళ్లాయప్ప, తెలుగు భాష అధ్యాపకులు శంకరనంద జూనియర్ కళాశాల, వెంకటేశ్వరరావు, ఫీజికల్ డైరెక్టర్ శంకరనంద జూనియర్ కళాశాల, గంగరాజు విశ్రాంత ఉపాధ్యాయులు, శాంత పాల్, తెలుగు భాష శిక్షకులు విశ్రాంత ఉపాధ్యాయులు, శ్రీ భువనకుమార్, ఆంగ్ల భాష శిక్షకులు, ప్రతిభా వికాస్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, రమేష్ డాన్స్ మాస్టర్, పాఠశాల ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఎం కళ్యాణ్ కుమార్ తెలుగు భాష శిక్షకులు మొదలగు వారు సభా కార్యక్రమం నందు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి మాట్లాడుతూ గత 40 రోజుల నుండి విద్యార్థిని విద్యార్థులకు అనేక అంశాలపైన డ్రాయింగ్ గణితం స్పోకెన్ ఇంగ్లీష్ తెలుగు వ్యాకరణం డాన్స్ మరియు యోగ అవగాహన శిక్షణ వారికీ పుస్తక పఠన అభిరుచిని పంపొడిస్తూ పోటీ తత్వం పెంపొడించే క్రమంలో చిత్ర లెకణం, వ్యాసరచన, మరియు క్విజ్ పోటీలను నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడమే కాక ప్రతి విద్యార్థిని విద్యార్థుల ను ప్రోత్సహింస్తూ బహుమతులను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన శిక్ష కులను గ్రంథాలయాధికారి ఘనంగా సత్కరించి శాలువాతో సన్మానిచడం జరిగింది. ఈ కార్యక్రమం నందు గ్రంథాలయ సిబ్బంది ఎం హేమలత గ్రంథాలయంధికారిణి, సిబ్బంది సి రాము పాఠకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కౌలు రైతులను ఆదుకోవాలని డిమాండ్

**జిల్లా కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా**



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం అందించే వ్యవసాయ ప్రయోజనాలు అందక జిల్లా వ్యాప్తంగా కౌలు రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించి, వారిని అన్ని విధాల ఆదుకోవాలని జిల్లా కౌలు రైతు సంఘం రంగారెడ్డి, జిల్లా నాయకులు పెద్ద ముష్టూరు వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు విరుపాక్షి డిమాండ్ చేశారు. కౌలు రైతు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద సంఘం ప్రతినిధులు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. కౌలు రైతు సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ కౌలు రైతులు ఎకరాకు ముందస్తు కౌలు రూ.50వేలు చెల్లించి, పంటల సాగుకు పెట్టుబడులు పెట్టి, పంటలు పండిస్తూ ప్రజలకు ఆహార ధాన్యాల కొరత తీరుస్తున్నారని గుర్తు చేశారు. ఇలాంటి కౌలు రైతులకు ప్రభుత్వము అమలు చేసే వ్యవసాయ ప్రయోజనాలు అందడం లేదని వాపోయారు. రైతు అనుమతి తప్పనిసరి చేస్తూ చేసిన సి సి ఆర్ సి 2019 చట్టం కౌలు రైతుల పాలిట శాపంగా మారిందని, అన్ని రకాల విత్తనాలు, ఎరువులు రాయితీతో అందజేయాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతులకు ఎలాంటి షరతులు లేకుండా గ్రామ పంచనామ ఆధారంగా రూ.10 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించి బాధిత కుటుంబాలను ఆదుకోవాలన్నారు. గ్రామసభల ద్వారా కౌలు రైతులకు సి సి ఆర్ సి కార్డులు మంజూరు చేయాలని, ప్రతి కౌలు రైతుకు అన్నదాత సుఖీభవ కింద రూ.20వేల ఆర్థిక సాయం వారి ఖాతాలకు జమ చేయాలని కోరారు. ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని, పండిన పంటలకు మార్కెట్ సౌకర్యంతో పాటు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. గతంలో సాగు చేసుకునే వారికే దేవాలయ భూములను సాగు చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. సంబంధిత వినతి పత్రాన్ని రెవెన్యూ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు నియోజకవర్గ అధ్యక్షులు సురేష్, మండల నాయకులు సుంకన్న, చెన్నయ్య,బి. సుంకన్న, శ్రీనివాసులు, ధనుంజయ, పెద్దన్న, గౌరమ్మ, సుధాకర్, దండోరా నాయకులు బెంజిమెన్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణా తరగతులు ముగింపు

**- వివిధ పోటీలలో విజేతలకు బహుమతుల ప్రధానం**



తాడిపత్రి మేజర్ న్యూస్:తాడిపత్రి శాఖా గ్రంథాలయము నందు వేసవి శిక్షణా తరగతులు ఏప్రిల్ 28 నుండి జూన్ 5 వరకు 45 రోజులు గ్రంథాలయాధికారి బి రవికుమార్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. వేసవి శిక్షణా తరగతులు ముగింపు సందర్భంగా స్థానిక గ్రంథాలయము నందు ముగింపు సమావేశం ఏర్పాటు ఆయన తెలిపారు . ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎస్. వీరారెడ్డి , కె సేతు , వి సూర్యనారాయణ రెడ్డి , పి సత్యప్రసాద్ పెన్షన్ సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చిన్నతనము నుండి గ్రంథాలయమునకు వచ్చి పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని తెలిపారు. ప్రముఖులు మాట్లాడుతూ చినిగిన చొక్కా అయినా తొడుక్కో – ఒక మంచి పుస్తకం కొనుక్కో అని ఒక మంచి మాట తో పుస్తకం విలువను పుస్తకం ఆవశ్యకతను గురించి తెలుపుతూ – పుస్తక ము ఒక మంచి నేస్తం అని పుస్తకాలను చదివే అలవాటు చిన్నప్పటినుంచే అలవర్చుకోవాలని , నేటి చరిత్ర భావితరాలకు అందించే ఒక అద్భుతమైన రూపమే పుస్తకం, అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానమనే జ్యోతిని మనలో వెలిగించి ముందుకు నడిపేసాధనమే పుస్తకమని తెలియజేశారు. అనంతరం వేసవి శిక్షణా తరగతులలో నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు ప్రముఖులచే బహుమతుల ప్రధానం చేయడం జరిగినది. పిల్లలకు బిస్కెట్స్ పంచడం జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థు లు ఉపాధ్యాయులు, గ్రంథాలయ పాఠకులు, ప్రజలు పాల్గొన్నారు .

## గో హత్య చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలి



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గో హత్య చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలని, ఎక్కడ గోహత్యలు జరగకుండా గోవులను కాపాడాలని భారతీయ జనతా యువ మోర్చా అనంతపురం జిల్లా అధ్యక్షుడు మంజుల వెంకటేష్ కోరారు. ప్రస్తుతం జరుగుతున్న గోహత్యలపై గుంతకల్ పట్టణంలోనే వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంజుల వెంకటేష్ మాట్లాడుతూ గో హత్యల నివారించేందుకు ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ కౌ స్లాటర్ చట్టం మరియు అనిమల్ ట్రాన్స్పోర్ట్ చట్టంను కచ్చితంగా అమలు చేయాలని గుంతకల్ డి.ఎస్.పికి తెలిపారు. అదేవిధంగా గుంతకల్లు సమీపంలో ఉన్న మొండాగుల కొట్టాల వద్ద పెద్ద ఎత్తున గోవధ జరుగుతుందని కాబట్టి ఆ గ్రామం పై ప్రత్యేక దృష్టి సారించి గోవధ జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు.

## విభిన్న ప్రతిభావంతులు, వృద్ధులకు..

## ఉపకరణాల పంపిణీకి చర్యలు

**ఎస్.కె ప్రభుత్వ ఉన్నత పాఠశాల కేంద్రంగా జూన్ 15వ తేదీన ప్రత్యేక శిబిరం**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ వ్యాప్తంగా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులకు అవసరమైన ఉపకరణాల పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్ తెలిపారు. గురువారం ఉపకరణాల పంపిణీకి సంబంధించి వివరాలను ఎంపీడీవో విలేకరులకు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉపకరణాల అంచనా నిమిత్తం ఎస్.కె ప్రభుత్వ ఉన్నత పాఠశాల కేంద్రంగా జూన్ 15వ తేదీన ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వినికిడి లోపం ఉన్నవారికి వినికిడి యంత్రం, చేయి, కాలు లేని వారికి కృత్రిమ అవయవములు, మూడు చక్రాల సైకిళ్లు, వీల్ చైర్లు, బ్యాటరీతో నడిచే ట్రై సైకిళ్లు, వృద్ధులకు చేతి కర్రల అవసరాల నిమిత్తం అంచనా వేయనున్నట్లు తెలిపారు. విభిన్న ప్రతిభావంతులు, వృద్ధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రవి ప్రసాద్ పిలుపునిచ్చారు.

## గోవధను అరికట్టాలి

**- బిహెచ్పి అధ్యక్షులు రవి చంద్ర**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** హిందువులు పరమ పవిత్రంగా, దేవతగా, తల్లిగా భావించి గోమాతగా పిలవబడే గోవులను పండుగల పేరుతో వధించడం హిందువుల మనోభావాలను భంగం కలిగించడమేనని విశ్వ హిందూ పరిషత్ భావిస్తున్నది. గోవధను అరికట్టాలని ఎస్సై కి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు రవి చంద్ర వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన గోవధ నిషేధ చట్టం ప్రకారం గోవులను వధించడం, చట్ట వ్యతిరేకంగా తరలించడం, బహిరంగ ప్రదేశాలలో పశువులను వధించడం లాంటివి చేయకుండా పోలీసులు గట్టి చర్యలు తీసుకోవాలని విన్నవిస్తూ విశ్వ హిందూ పరిషత్ శాఖ కనేకల్ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ వారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అన్నారు. గోవుల అక్రమ రవాణా లేదా వధించడం లాంటి చర్యలను గమనించినప్పుడు ప్రజలు పోలీసులకు గాని లేదా డయల్ 100 కు గాని లేదా విశ్వ హిందూ పరిషత్ దృష్టికి గాని తీసుకురావాలని ఈ సందర్భంగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ శాఖ కనేకల్ అధ్యక్షులు డోన్ రవి చంద్ర, ఉపాధ్యక్షుడు దత్త తిప్పేస్వామి, ప్రధాన కార్యదర్శి బారిక నాగరాజు, భజరంగ్ దళ్ సంయోజక్ రాచర్ల రమేష్, కోశాధికారి కురుబ మణికంఠ, భారతీయ జనతా పార్టీ మండల కన్వీనర్ కురుబ తిప్పేస్వామి మరియు కార్యవర్గ సభ్యులు డీ. మనోజ్, కే. వరుణ్, వై రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌కు ఘన సన్మానం



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూ పురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతనంగా డైరెక్టర్ గా నియమితులైన బిజెపి మాజీ పట్టణ అధ్యక్షులు శంకర్ సతీమణి సరస్వతికి కూటమి, నాయకులు దృశ్యాలవా పూల బొకేలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన డైరెక్టర్ సరస్వతి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే బాలకృష్ణ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే రాష్ట్ర, జిల్లా కూటమి నాయకులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు వరప్రసాద్, మాజీ మండల అధ్యక్షులు బద్రి, సునీల్ కుమార్, శ్రీనివాసులు, శ్రీరాములు, అశోక్ కుమార్, మంజునాథ, శేఖర్ వెంకటరామిరెడ్డి, బజరంగ్దళ్ నవీన్, మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు భాగ్యమ్మ, అనితమ్మ, రమ్య, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులు, వికలాంగులకు సహాయ పరికరాల కోసం ప్రత్యేక శిబిరాలు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం జిల్లాలోని దివ్యాంగులు, వయోవృద్ధులకు సహాయ జీవన పరికరాల పంపిణీ కోసం భారత ప్రభుత్వ కృత్రిమ అవయవాల తయారీ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 12 నుంచి జిల్లాలోని ఆరు నియోజకవర్గాలలో ప్రత్యేక గుర్తింపు శిబిరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా దివ్యాంగ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడి బి వినోద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక శిబిరం 12న కళ్యాణదుర్గంలోని కేసి ప్రభుత్వ పాఠశాలలో, 13న శింగనమల నియోజకవర్గంలోని బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని పెద్దమ్మ గుడి పక్కన ఉన్న ఎంపీపీ పాఠశాలలో, 14న అనంతపురం అర్బన్ పరిధిలో పోలీస్ ట్రైనింగ్ కాలేజీ (పి టి సి) లో రాప్తాడు, అనంతపురం రూరల్ మండలాలకు, 15న ఉరవకొండ లోని గవి మఠం ఎదురుగా ఉన్న ఎస్.కె ప్రభుత్వ పాఠశాల లో, 16న రాయదుర్గంలోని నేసే పేట ఏపీ మోడల్ స్కూల్లో, 17న గుంతకల్ పట్టణంలోని భాగ్యనగర్ లో ఉన్న ఎస్.కె ప్రభుత్వ పాఠశాల, 18న తాడిపత్రిలోని 15వ వార్డు జూనియర్ కళాశాల దగ్గర ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఈ ప్రత్యేక గుర్తింపు సభ్యురాలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ పరికరాల ఎంపికకు దారిద్ర రేఖ పరిమితి లోబడి ఆదాయం కలవారు, భౌతిక అవసరాలను బట్టి సహాయ ఉపకరణాలు వినియోగం తప్పనిసరి అయిన వారు, అర్హతను బట్టి ఒక వ్యక్తికి ఒకటి కంటే ఎక్కువ ఉపకారణాలు అవసరమైన వారు అర్హులన్నారు. శిబిరానికి హాజరయ్యే దివ్యాంగులు తప్పనిసరిగా యూ డి ఐ డి కార్డు లేదా రసీదు, ఆధార్ కార్డు, సదరం వైద్య ధ్రువీకరణ పత్రము, రేషన్ కార్డు లేదా ఆదాయ ధ్రువీకరణ పత్రము, నాలుగు పాస్ ఫోటోలు, మొబైల్ నెంబరు ఉన్న అన్ని ధ్రువపత్రాల ను తీసుకురావాలని తెలిపారు. వయోవృద్ధులు కూడా శిబిరానికి వచ్చే సమయంలో రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రము, నాలుగు పాస్ ఫోటోలు, మొబైల్ నెంబర్ ఉన్న అన్ని పత్రాలను జిరాక్స్ కాపీలు తీసుకురావాలని తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### - ఢిల్లీలో జరిగిన పర్యావరణ సదస్సులో అనంత మేయర్ వసీమ్




అనంతపురం మేజర్ న్యూస్ : పర్యావరణ పరిరక్షణ నగరం లోని ప్రతి ఒక్క పౌరుని బాధ్యత అని అనంతపురం మేయర్ వసీమ్ తెలిపారు. భారత ప్రభుత్వ పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో గురు వారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2025ని పురస్కరించుకుని న్యూఢిల్లీలో ఒక రోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సదస్సులో అనంతపురం మేయర్ వసీమ్ పాల్గొన్నారు. ఈ సంవత్సరం "ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం" అనే థీమ్ మీద సదస్సు జరిగిందన్నారు. సదస్సు లో పాల్గొనడం వల్ల కాలుష్యం నివారణకు దేశం లోని వివిధ నగరాల్లో చేపట్టిన కార్యక్రమం గురుంచి వివిధ ప్రాంతాల్లోని వక్తలు, ప్రతినిధులు ఎన్నో అంశాలు వివరించారన్నారు. నగరాల్ల నిర్వహణ లేని చెత్తాచెదారం వల్ల ఎదురయ్యే పర్యావరణ మరియు ప్రజారోగ్య సవాళ్లను పరిష్కరించాల్సిన తక్షణ చర్యలపై సదస్సులో పాల్గొని వివరించడం జరిగిందన్నారు. సమాజంలోని అన్ని రంగాలలో స్థిరమైన అభివృద్ధి మరియు పర్యావరణ హితాన్ని కోరే పలు తీర్మానాలు చేసారన్నారు. సదస్సు లో ఢిల్లీ ముఖ్య మంత్రి రేఖా గుప్తా, పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ మంత్రి భూపెంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు తీరనున్న తాగునీటి కష్టాలు

కూడేరు మేజర్ న్యూస్: కూ దేరు మండల ప్రజలకు తాగునీటి కష్టాలు తీరనున్నాయి. గురువారం ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ,పయ్యావుల శ్రీనివాసులు యొక్క ఆదేశాలతో కూడేరు మండల టిడిపి నాయకులు తాగునీటి కోసం ఆర్టీసీ బస్టాండ్ దగ్గర బోరు వేశారు. నీటి కోసం మహిళలు ఖాళీ బిందెలతో జాతీయ రహదారిపై రాస్తారోకో చేసారు గత 20 రోజుల నుంచి కూ దే రు మండల ప్రజలు తాగునీటి కోసం నానా అవస్థలు పడుతుండడంతో, గ్రామ సర్పంచ్ మండల టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ట్యాంకర్లతో నీటిని సరఫరా చేసేవారు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ ఆదేశాలతో, కాల్వ కింద మరియు ఎస్సీ కాలనీలో , కొత్త బస్టాండ్ దగ్గర తాగునీటి బోరును మండల టిడిపి నాయకులు వేశారు నీరు సమృద్ధిగా పడడంతో మండల ప్రజల తాగునీటి కష్టాలు తిరునట్లు, మండల ప్రజలు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ కు ధన్యవాదాలు తెలిపారు.



# డబ్బుకు లోకం దాసోహం..

## తవ్వే కొద్దీ బయటపడుతున్న ఆ శాఖ తిమింగలం అవినీతి

- గరుడంపల్లి ఆయా ప్రమోషన్లో కూటమి చెప్పిన ఖాతర్ చేయని అధికారిని
- ఎవరైనా లీవులు పెట్టితే జీతం వచ్చేలా ప్రణాళికలు -ముడుపులు ముట్టందే ఫైలు కదలని వైనం
- ఐసిడిఎస్‌లో ఆ అధికారినికి వసూళ్లలో ఇద్దరు నాయకురాలు కీలక పాత్ర

ధర్మవరం మేజర్ న్యూస్: ధర్మవరం ఐసిడిఎస్ కార్యాలయం... ఇక్కడ ఏ అధికారిని వచ్చిన కాసుల వర్షంలో మునిగి తేలుతుంటారు. అందిన కాటికి దోచుకోవడమే పరమావధిగా పెట్టుకుంటారు ఏమో ఈ సెంటర్ కు రావా లంటే పోటీ పడుతుంటారు. ఇక్కడ కాసులకు కొదవలేదు అందుకు చిత్రవిచిత్రాలు చేస్తుం టారు. ఈవెంట్ల పేరుతో వచ్చిన డబ్బుల్లో పర్సంటేజ్ డిమాండ్ చేయడం


31 May 2025 - Page 1

ధర్మవరం ఐసిడిఎస్‌లో

అవినీతి తిమింగలం..

కాయగూరలు అద్దె భవనాలు లో కమిషన్ల రూపంలో అంగన్వాడీల నుంచి ముక్కు పిండి వసూలు చేయడం ఇక్కడ నిత్య కృత్యమ వుతుంది. కాసులు ఇస్తే చాలు అడ్డగోలు పదోన్నతులు కల్పించడం ధర్మవరం ఐసిడిఎస్ లో జరుగుతున్న అవినీతి తంతుకు ఎన్నో నిదర్శనాలు. మామూలు ఇవ్వకపోతే ప్రమోషన్లు కాదు కదా ఏళ్ల తరబడిన ఆయా గానే పనిచేయాల్సి ఉంటుంది. ఈ అవినీతి అక్రమాలలో జిల్లా స్థాయి అధికారులు ఇక్కడ అవినీతి అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోతున్నాయి అన్న విమర్శలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. దీంతో ప్రతి నెల లక్షల్లో అవినీతి అక్రమాలకు ధర్మవరం ఐసిడిఎస్ కేరాఫ్ గ నిలుస్తోందన్న విమర్శలు కూటమి ప్రభుత్వం రావడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది.

### ముడుపులిస్తే చాలు పదోన్నతులు తారుమారు....

ధర్మవరం ఐసిడిఎస్ పరిధిలో ఎవరైనా న్యాయబద్ధంగా పదోన్నతులు వస్తాయని అనుకుంటే పప్పులో కాలేసినట్లే . ఇక్కడ పదోన్నతికి అన్ని అర్హతలు ఉన్న మనీ అనే పదాన్ని ముందు వరుసలో పెట్టకపోతే ఫైల్ ఒక్క అంగుళం కూడా కదలదంటే కదలదు ఇది పచ్చి నిజం. ఒక సెంటర్లో అంగన్వాడీ టీచర్ పోస్ట్ కాళీ పడితే ఆస్థానంలో కింది స్థాయి లో ఉండే ఆయాకుపదోన్నతి ఇవ్వాలన్నది ప్రభుత్వ నిబంధన. ఇక్కడ మాత్రం ఆ నిబంధనలు ఏవి పాటించరు. మామూలు ఇస్తే చాలు ఇతర ప్రాంతాల్లో ఉన్న వారిని అయినా సరే తీసుకువచ్చి పదోన్నతి కల్పిస్తారనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ధర్మవరం మండలం గరిడంపల్లి లో అక్కడ అంగన్వాడీ టీచర్ బదిలీపై వెళ్లడంతో గత నాలుగు సంవత్సరాలుగా ఆ పోస్టు ఖాళీగా ఉంది. వాటిని ప్రస్తుత ఆయాతో భర్తీ చేయాల్సి ఉంది. కూటమి ప్రభుత్వంలోని టిడిపి బిజెపి పార్టీలకు చెందిన ప్రముఖ నాయకులు ఆయాకు పదోన్నతి కల్పించాలని ఇక్కడ అధికారిని చెప్పిన ఖాతరు చేయకపోవడం తో వారు తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది.

ఎల్సికేపురం సెక్టర్ లో ఏడాది క్రితం ఒకరు అంగన్వాడి టీచర్ గా చేరారు. వారికి ఎటువంటి అంగవైకల్యం లేకపోయినా దొంగ సర్టిఫికెట్ పొందడం అదంతా ఫేక్ అని తెలిసిన ఫిర్యాదు చేయకపోగా ఉద్యోగం ఇచ్చి మరొకరికి అన్యాయం చేసి భారీ ఎత్తున ముడుపులు పొం దినట్లు ఆ శాఖలోని గుసగుసలు వినిపిస్తు న్నాయి. ప్రతి అంగన్వాడి సెంటర్ నందు సిబి ఈవెంట్లు నిర్వహిస్తుండాలి. గర్భిణీలు, చిన్నారులకు ఆరోగ్య సమస్యలపై వివరించాల్సి ఉంటుంది. ఇందుకుగాను నెలకు రెండుసార్లు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రతి ఈవెంట్ కు 250 రూపాయలు చొప్పున కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది. ఈమధ్య ఏడాది కాలానికి ఒక్కొక్క అంగన్వాడి సెంటర్ కు రూ. 5500 మంజూరు అయింది. ఆ అధికారులకి అడుగులకు మడుగులొత్తే ఇద్దరు నాయకురాలు ప్రతి సెంటర్ నుంచి రూ 250 రూపాయలు చొప్పున రూ. 70000 వసూలు చేసి ఆ అధికారిని కి ముట్ట చెప్పినట్లు కొందరి టీచర్లే పేర్కొనడం విశేషం.

### కూటమి నాయకులను లెక్క చేయని వైనం.....

కూటమైతేనేం... అడిగింది ఇవ్వకపోతే... ఏ ఒక్క పని చేయమన్న రీతిలో వ్యవహరిస్తుండటం తో కూటంలోని ప్రధాన నాయకులు ఆ అధికారులపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల వచ్చిన వివిధ పత్రికలలో అధికారిణి అవినీతి కథనాలపై విచారించాయి చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులపై ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. అధికార పార్టీకి సహకరించే పోయినప్పుడు మనం ఎందుకు ఇక్కడ ఉండనీయాలి ఇక్కడి నుంచి బదిలీ వేటు వేయాల్సిందేనని తీర్మానించుకున్నట్లు ఎన్డీఏ కూటమిలోని ఓ నాయకుడు ఆగ్రహాన్ని వెలిబుచ్చారు.



## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి ఒకరికి తీవ్ర గాయాలు



రాప్తాడు మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో స్థానిక జాతీయ రహదారిపై ఐచర్ షోరూమ్ వద్ద గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో రామునేపల్లి గ్రామానికి చెందిన లింగారెడ్డి ( 70) మృతి చెంది ఇదే గ్రామానికి చెందిన వెంకటరాముడుకు తీవ్ర గాయాల పాలైన సంఘటన చోటు చేసుకుంది . పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల మేరకు లింగారెడ్డి , వెంకటరాములు వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించే వారిని గురువారం ఉదయం గార్లదిన్నెకు ద్రాక్ష కోయడానికి కూలి పనికి ద్విచక్ర వాహనంలో వెళు తుండగా మార్గమధ్యంలో రాప్తాడు వద్ద జాతీయ రహదారిపై ఐచర్ షోరూమ్ వద్ద వెనుక నుండి గుర్తు తెలియ వాహనం బలంగా ఢీ కొట్టిందని ఈ ఘటనలో లింగారెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు తీవ్రంగా గాయపడిన వెంకట్రాముడు మెరుగైన చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు

## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని దొన్నికోట గ్రామానికి చెందిన ఎనుముల సోమశేఖర్ నాయుడు (30) నల్లమాడ సమీపంలోనే చిల్లగూర్లపల్లి కి వెళ్లే అడ్డరోడ్డు వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బంధువులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. సోమశేఖర్ నాయుడు కుటుంబ సభ్యులతో కలిసి పుట్టపర్తి మండలం కంబాల పర్తి గ్రామం అత్తగారింటికి అత్తగారి ఇంటికి భార్య సాయమ్మ తో కలిసి వెళ్లడం జరిగింది. ఇరువురు కొత్త బట్టల ను అత్తగారి ఇంటి నుంచి పసుపు కుంకుం తీసుకుని గురు వారం బయలుదేరి రావడం జరిగిందని, ఈ క్రమంలో భార్య ఇరువురు నల్లమాడకు రావడం జరిగిందన్నారు. ఎద్దుల వాండ్ల పల్లి తండా చిల్లగూర్లపల్లి అడ్డరోడ్డు వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న కారు అతి వేగంగా వచ్చి సోమ శేఖర్ నాయుడు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడని, పేర్కొన్నారు. మృతునికి కుమారుడు భార్య సాయమ్మ ఉన్నారు. నల్లమాడ పోలీసులు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## కోవిడ్ ప్రబలుతున్న వేళ అప్రమత్తంగా ఉండండి

### మండల వైద్యాధికారి సాహితి



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం మండల వైద్యాధికారి సాహితీ ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులకు పరీక్షలు జరిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ.. కోవిడ్ ప్రబలుతున్న వేల ప్రజల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. దగ్గు,జ్వరము, జలుబు, తలనొప్పి వంటి లక్షణాలు ఉంటే వెంటనే ఆరోగ్య కేంద్రానికి వచ్చి పరీక్షలు చేసుకోవాలని తెలిపారు, ప్రతిరోజు ఆరోగ్య కేంద్రానికి 60 నుంచి 70 మంది దాకా రోగులు వస్తున్నారని తెలిపారు.

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శింగనమల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోహిత్,పంచాయితీ కార్యదర్శి లీలారాణి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం, వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శింగనమల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో ఏపీ నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యం.ఆదినారాయణ, ఉపాధిహామీ సిబ్బంది ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి కర్తవ్యం అని పర్యావరణాన్ని కాపాడటానికి ప్రతి క్కరు కృషి చేయాలని కోరారు.మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని తెలిపారు.ప్లాస్టిక్ కవర్లను,వస్తువులను నిషేధించి బయోడిగ్రేడబుల్ బ్యాగులు వాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సి. వెంకటేష్,ఆయకట్టు ప్రెసిడెంట్ సత్యనారాయణ, మాసుల సూర్య ప్రకాష్,మాసూల చంద్ర, టి ఏ ప్రభాకర్ ఎంపీడీఓ కార్యాల సిబ్బంది అక్బర్, ఫీల్డ్ అసిస్టెంట్ మహేష్ యాదవ్ ,సురేష్ యాదవ్, ఐ టిడిపి ముని, బోయ నరేష్ ,ఉపాధి హామీ కూలీలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాగానపల్లెలో వివాహిత ఆత్మహత్య

లేపాక్షి, మేజర్ న్యూస్:మండల పరిధిలోని చోళ సముద్రం పంచాయతీ పరిధిలోని నాగానపల్లికి చెందిన సవిత(35) అనే మహిళ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్టు ఏయస్ఐ షర్ఫుద్దీన్ గురువారం తెలిపారు. వివరాలు ఇలా వున్నా యి. మృతురాలి భర్త ఆదినారాయణ ప్పకు కొంతకాలంగా మద్యం కు బానిస య్యాడని, అంతేకాకుండా వివాహం అయి 10 సంవత్సరాలు కావస్తున్నా సంతానం లేదని భార్య భర్తల మధ్య కలహాలు చోటు చేసుకు నేవని ఫిర్యాదులో పేర్కొన్నారు. రన్నారు. దీంతో మృతురాలు జీవితం మీద విరక్తి చెంది బుధవారం అర్ధరాత్రి సమయంలో ఇంటి పైకప్పుకు తాడుతో ఉరి వేసుకుందని తెలిపారు. అయితే వెంటనే కనుగొని చికిత్స నిమిత్తం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందిందన్నారు. కేసు నమోదు చేసుకుని శవ పరీక్షలు చేశామని తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### - మొక్కలు నాటుతున్న కాలవ భరత్



గుమ్మగట్ట మేజర్ న్యూస్: గుమ్మగట్ట మండలం బేలోడు గ్రామంలో ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవంలో కార్యక్రమం లో రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భరత్ పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని కాలవ భరత్, అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి పరిరక్షణ మన అందరి బాధ్యత ప్రతి చెట్టు నీరు గాలి విలువలను గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది మన భవిష్యత్తులో తరాల కోసం శుభ్రమైన హరితమైన ప్రపంచాన్ని సృష్టించేందుకు అందరం కలిసి అడుగేద్దాం పర్యావరణ పరిక్షణ దినోత్సవం సందర్భంగా క్లస్టర్ ఇన్చార్జి కాలవ సన్నన్న, మండల కన్వీనర్ గిరి మల్లప్ప, టిడిపి యువ నాయకుడు బేలోడు సంజీవ, అంగన్వాడి కేంద్రంలో మొక్కలను నాటారు. ప్రతిఒక్కరూ మొక్కలు పెంచి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో వీరాపురం సర్పంచ్ నాగరాజు పై దొడ్డి రాజు, ఉపాధి కార్మికులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# ప్రపంచ పర్యావరణ పరిరక్షణ మహోత్సవంలో కాలవ భరత్

### - చెట్లతోనే మానవళి మనుగడ



గుమ్మగట్ట మేజర్ న్యూస్: గుమ్మగట్ట మండలం చెట్లతోనే మానవళి మనుగడ సాధ్యమని, హరితాంధ్ర ప్రదేశ్ లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటుతున్నామని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భరత్ స్పష్టంచేశారు. మొక్కలను నాటడమే కాకుండా వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం వన మహోత్సవం సందర్భంగా మండల వ్యాప్తంగా ఐదు వేల మొక్కలను నాటారు. గురువారం గుమ్మగట్ట మండలం బిటి ప్రాజెక్ట్ గ్రామంలోకె జి బి వి పాఠశాల ఆవరణలో మండల కన్వీనర్ గిరిమల్లప్ప, క్లస్టర్ ఇంచార్జ్ కాలువ సన్నన్న లతో కలిసి కాలవ భరత్ మొక్కలు నాటారు ఈ సందర్భంగా కాలవ భరత్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఇంటి నుంచే ప్రారంభం కావాలన్నారు. ప్లాస్టిక్ వినియోగానికి అందరూ దూరంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పచ్చని చెట్టుతోనే మానవాళి మనుగడ సాధ్యమని స్పష్టంచేశారు. రాష్ట్రంలో పచ్చదనాన్ని గణనీయంగా పెంచి హరితాంధ్ర ప్రదేశ్ ఆవిష్కరణకు, పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిం దన్నారు. దీనిలో భాగంగా ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటాలని సీఎం చంద్రబాబు ఆదేశించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పండగలా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పచ్చదనం 30.5 శాతం ఉందన్నారు.ప్రతి ఏటా రాష్ట్రంలో పచ్చదనం 1.50 శాతం పెంచేలా సీఎం చంద్రబాబు ప్రణాళికలు రూపొందించారన్నారు.మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించే బాధ్యత కూడా అందరూ తీసుకోవాలన్నారు.

ఈకార్యక్రమంలో ఎంపీడీఓ బి రామకృష్ణ,ఏపీఓ సురేష్,75వీరాపురం సర్పంచ్ నాగరాజు,డీలర్ సత్యన్నారాయణ,పైదొడ్డి రాజు,బెలోడు సంజీవ,మూర్తి,శివరాజు,ఎస్సిసెల్ జిల్లా అధికార ప్రతినిధి అంజి,సూరి,ఐటీడీపీ మండల అధ్యక్షులు రవిచంద్ర, స్కూల్ చైర్మన్ రాజు,పంచాయతీ రాజ్ ఫీల్డ్ అసిస్టెంట్లు, కెజి బి వి ప్రిన్సిపాల్ షబానా బేగం, సిబ్బంది కార్మికులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## జన్మదినం సందర్భంగా ఆసుపత్రి రోగులకు పౌష్టిక ఆహారం



గుమ్మగట్ట మేజర్ న్యూస్: గుమ్మగట్ట మండలం గోనబావి గ్రామానికి చెందిన శ్రీనివాసులు దంపతులు వాల్మీకి తలారి లావణ్య , జన్మదిన సందర్భంగా రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులకు, గర్భిణీలకు పాలు, పళ్ళు, బ్రెడ్ నీరగంటి శ్రీనివాస్ వారి శిష్య బృందం అందించారు..

పి ఎ సి టి సేవా సంస్థగా ముందుకు వచ్చి యువతకు , మహిళలకు ఆదర్శంగా ప్రోత్సాహంగా, అనేక సేవా కార్యక్రమాలు అందించి ప్రతి కార్యక్రమంలోనూ తోడుగా నిలుస్తూ ప్రత్యక్షంగా పరోక్షంగా అందరితో కలివిడిగా మంచి మనసుతో మంచి జరిగే ప్రతిచోట వారి యొక్క హస్తం ఎప్పుడు ఉంటుందని చాటి చెబుతూ సమాజ సేవలలో తమకంటూ మంచి గుర్తింపు, చెరగని ముద్ర వేసుకున్నా నీరగంటి శ్రీనివాసులు దంపతులు పౌష్టిక ఆహారం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులందరికి అందించారు,, తదనంతరం కేక్ కట్ చేసి వేడుకలను జరిపారు, ఈ కార్యక్రమంలో నీరగంటి శ్రీనివాసులు ,శిష్యులు, పాల్గొన్నారు

## గోవధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి



శింగనమల,మేజర్ న్యూస్ :గోవధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని మండల బిజెపి మాజీ మండల అధ్యక్షుడు రాగేని రామంజి యాదవ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులు గోవులను దేవతగా పూజిస్తారని తెలియజేశారు. హిందువులు గృహ ప్రవేశం చేసే గోవులను ఇంటిలోకి ఆహ్వానించి ప్రత్యేక పూజలు చేస్తారని తెలిపారు. గోపూజ సమస్త దేవతలు పూజించిన పుణ్యం వస్తుందన్నారు.గోవు పాలు పంచ పూజ కార్యక్రమాలకు ఉపయోగిస్తారని అలాంటి గోవులను వధించకుండా ప్రత్యేక చట్టం తీసుకరావాలని కోరారు. గోవధ నిషేధం చట్టానికి పకడ్బందీగా జరిగే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం



తనకల్లు, మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తే రాబోయే తరానికి మేలు చేసిన వారమవుతామని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అటవీ శాఖ డివిజనల్ అధికారి గుర్రప్ప పేర్కొన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పాలసముద్రం పంచాయతీ పరిధిలోని సచివాలయం వద్ద మొక్కలు నాటి కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టినట్లు తెలిపారు. మొక్కలు నాటితే అవి మనకు ప్రాణవాయువును ప్రసాదిస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శోభా సువర్ణమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి, కార్యదర్శి అంజనేయులు, వీఆర్వో నజీర్, మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, జనసేన నియోజకవర్గ అధ్యక్షులు కొట్టి కుమార్, జనసేన కన్వీనర్ కె.వి రమణ, క్లస్టర్ ఇంచార్జ్ మల్లికార్జున, బుగిడే గోవిందు, బోగిడే చంద్ర, సోంపాలెం నాగభూషణ, మీ రాశి వేమనారాయణ, ఎంపీటీసీ అమర్ కార్తికేయ, వాల్మీకి అశోక్, పులి కంటి నరసింహులు, అటవీశాఖ అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్ వేణు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుష్కలంగా తాగు నీరు.. ఎమ్మెల్యేకు తెలిపిన నాయకులు

తనకల్లు, మేజర్ న్యూస్ :కదిరి నియోజకవర్గ శాసనసభ్యుడు కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు మండల మాజీ కన్వీనర్ బీగం శంకర్ నాయుడు, గౌరవ సర్పంచ్ మూడే ఉత్తన్న నాయక్, కాంతమ్మ కృషి తో గత 2 రోజుల నుంచి గెమె నాయక్ తండా పంచాయతీలో నీటి సదుపాయం లేని గ్రామాలకు బోర్లు వేసే కార్యక్రమం జరుగుతోంది. అలాగే బుధవారం రాత్రి గేమ్ నాయక్ తండా లో బోర్ వేయగా నీరు పుష్కలంగా పడ్డాయి. నీటి సదుపాయం కల్పించినందుకు గేమే నాయక్ తండా ప్రజల తరపున గౌరవ శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ కు ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కన్వీనర్ బీగం శంకర్ నాయుడు, టీడీపీ నాయకులు నాగరాజు, మూడే మహేష్ నాయక్, భూక్య మునిస్వామి నాయక్, మూడే బాలాజీ నాయక్, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.





## రెండవ రోజు ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ శిక్షణ

### – హాజరైన జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు, వ్యవసాయ శాఖ అధికారులు

బుక్కపట్నం మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండలం పరిధిలోని కోట్లపల్లి గ్రామంలో గురువారం ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ శిక్షణ కార్యక్రమం రెండవ రోజు జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులను సాగుచేసిన పలు మోడల్లను అదేవిధంగా ఘనజీవామృతం, ద్రవ జీవామృతం వంటి ఇన్పుట్స్ తయారీ ప్రక్రియను అధికారులు పరిశీలించారు. అనంతరం ఏటీఎం మోడల్ లో పలు రకాల విత్తనాలను విత్తడం, సీడ్ ఫెర్టిలైజేషన్ ను అధికారులు రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిఎండిఎస్ మోడల్ లో సాగుచేసిన పంటలను సందర్శించి పిఎండిఎస్ పంట అమలును అధికారులు పరిశీలించారు. ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ శిక్షణలో పాల్గొన్న వ్యవసాయ అధికారులు ఇన్పుట్స్ తయారీ అదేవిధంగా పలు మోడల్లో విత్తనాలను విత్తనంలో చురుగ్గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు తో పాటు సహాయ వ్యవసాయ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, హార్టికల్చర్ అధికారులు, ప్రకృతి వ్యవసాయ అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నాగరాజు మృతి



అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని పి. బ్యాడిగె ర గ్రామం మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నాగరాజు( 88) గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. మృతి సమాచారం తెలుసుకున్న సి డబ్ల్యూ సి రఘువీరారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధాకర్ సిరా ఆసుపత్రికి చేరుకుని నాగరాజు మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. నాగరాజు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. పంచాయతీలో అందరి మన్నన లను పొందిన నాగరాజు, పంచాయితీ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించేవారన్నారు కాంగ్రెస్ నాయకులతో పాటు గ్రామపంచాయతీ ప్రజలు ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తరలివచ్చి భౌతికాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## గాయపడిన వ్యక్తిని ఆస్పత్రిలో చేర్పించిన వందేమాతరం టీమ్



తనకల్లు, మేజర్ న్యూస్ :మండలం లోని కొక్కంటి క్రాస్ చెక్ పోస్ట్ దగ్గర గురువారం మారప్ప గారిపల్లి కి చెందిన రహంతుల్లా అనే వ్యక్తి గాయపడ్డాడు. విషయం వందేమాతరం టీం కి ఫోన్ చేయగా వెంటనే స్పందించి వందేమాతరం టీమ్ అంబులెన్సులో హాస్పిటల్ కి చేర్చడం జరిగింది.వందేమాతరం టెమ్ ఉచిత ఉచిత అంబులెన్స్, క్షతగాత్రులను ఆసుపత్రి లో చేర్పించడం వల్ల ప్రాణాలు పోకుండా కాపడుతున్నారాని మండల ప్రజలు అనుకుంటున్నారు.

## ఉర్దూ పోస్టులకు ఉరి.. ఆర్యుటిపి ఆవేదన



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురము జిల్లాలో ప్రస్తుతం జరుగుతున్న పాఠశాల పునర్నిర్మాణ కార్యక్రమంలో ఉర్దూ ఉపాధ్యాయులకు చాలా అన్యాయం జరుగుతోంది. క్యాడర్ స్ట్రెంగ్త్ పేరు తో తెలుగు స్కూల్ లోఉన్న ఉర్దూ పోస్టులు తొలగించబడ్డాయి. తొలగించబడిన ప్రతి స్కూల్లోనూ25 నుంచి 50వరకూ మైనారిటీ పిల్లలు ఉన్నారు అయిన గానీ ఉర్దూ పోస్టులను తొలగించారు ఇది ఎంతవరకు సమంజసము అర్థం కావడం లేదు రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ తరుపున రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఫైరోజ్ అహ్మద్, అనంతపురము జిల్లా అధ్యక్షుడు హబీబుర్ రెహమాన్ ఎన్నో సార్లు వినతి పత్రం ఇచ్చిన తరువాత కొన్ని పోస్టుల మాత్రమే కొన్ని పాఠశాలలో మాత్రమే కేటాయించారు. ఇంకా చాలా పోస్టులు చూపించకుండా ఉర్దూ పోస్టులు తెలుగు పోస్టులుగా మార్చేసి ఉర్దూ ఉపాధ్యాయులకు తీరని అన్యాయం చేస్తున్నారు. దయ చేసి అన్ని పోస్టులను సరిదిద్దాలని కోరారు. ఈ ప్రక్రియ వలన ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ స్కూల్లో ఎప్పుడూ లేని విధంగా ఈ సారి 32 పోస్టులు సర్ ప్లస్ గా చూపబడ్డాయి ఉర్దూ పోస్టులను అలాగే కొనసాగించాలని అధికారులను కోరారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### – మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి

తాడిపత్రి మేజర్ న్యూస్ : పర్యావరణ పరిరక్షణ సందర్భంగా గురువారం పెన్నా నది పరివాహ ప్రాంతంలో మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్లు, వైస్ చైర్మన్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరికి బాధ్యత ఉందన్నారు. అయితే ఇలాంటి కార్యక్రమాలు ప్రచారానికే పరిమితం అయ్యాయి అన్నారు.ప్రచారానికే ఖర్చు పెట్టడం జరుగుతుంది కానీ కార్యక్రమలు చేయడంలో అధికారులు పూర్తి విఫలమయ్యారన్నారు. ముఖ్యంగా అటవీ శాఖ అధికారులు ఏమయ్యారో, ఎక్కడ ఉన్నారో అర్థం కావడం లేదన్నారు. ఎర్రగుంటపల్లి గ్రామ నర్సరీలలో మొక్కల పెంపకం ప్రచారం జరుగుతుంది తప్ప పంపిణీ జరగలేదు అన్నారు. మా ప్రాంతానికి ఒక్క మొక్క ఇచ్చిన పాపను పోలేదన్నారు. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ఐదు నుంచి ఆరు లక్షలు ఖర్చుచేసి



మొక్కలు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కచ్చితంగా సమస్యను అధికారులు స్పందించి పర్యావరణ పచ్చదనం కోసం మొక్కలు కచ్చితంగా తాడిపత్రి మున్సిపాలిటీకి ఇవ్వాలని అధికారులను డిమాండ్ చేశారు. నేను తాడిపత్రి చెట్ల పచ్చదనం ఉందంటే అది ఆర్డిటి పుణ్యమే అన్నారు.

# చెట్లు పెంచితే క్షేమం – చెట్లు నరికితే క్షామం

### పర్యావరణ దినోత్సవం సందర్భంగా మెగా ప్లాంటేషన్లో పాల్గొన్న కలెక్టర్ వినోద్ కుమార్

### ఎమ్మెల్యే పరిటాల సునీత, ది ఐడియల్ లివింగ్ వ్యవస్థాపకులు ఎలుగు సురేష్ కుమార్

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్బంగా పంపునూరు పార్క్ లో రాష్ట్రప్రభుత్వం అటవీశాఖ వారు చేపట్టిన మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో రాప్తాడు ఎం ఎల్ ఎ పరిటాల సునీత, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జిల్లా అటవీశాక అధికారులు, ప్రముఖ సైకాలజిస్ట్, ది ఇడియల్ లివింగ్ వ్యవస్థాపకులు ఎలుగు సురేష్ కుమార్, పంపునూరు ఎంపీడీఓ లు, సర్పంచ్, తెలుగు దేశం కార్యకర్తలు హాజరై విజయవంతం చేసారు. పరిటాల సునీత మాట్లాడుతూ.. సంవత్సరాలు పెరిగిన పెద్ద చెట్లను పీర్ల పండుగకనో సభలపేరుతోనో, రోడ్ల విస్తరణ భాగంలో, కరెంటు వైర్లకు అడ్డ వస్తున్నాయనో విచక్షణ లేకుండా నరకడం చాలా తప్పు. అది చాలా పాపం. మన కన్న బిడ్డలను పెంచినట్టుగా మొక్కలను పెంచాలని ప్రజలకు తెలియజేసారు. ఎలుగు సురేష్ కుమార్ తన కుటుంబం తో



ముఖ్యంగా 6 నెలల మనవరాలితో 80 మంది బృందంతో కలిసి ఈ కార్యక్రమం కు వచ్చినందుకు ఎమ్మెల్యే పరిటాల సునీత జిల్లా అటవీశాక అధికారులు అభినందించారు. అలానే అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ది ఐడియాల్ లివింగ్ సేవా సంస్థ 2006 నుండి ఎన్నో కార్యక్రమాలతో పాటు ముఖ్యంగా తను వ్యక్తిగతంగా 50 వేల మొక్కలు, బృందం తో కలిసి సుమారుగా 5 లక్షల మొక్కలు నాటడం ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని తెలియజేసారు. ఇది రాష్ట్రంలోనే కాదు దేశవ్యాప్తంగా ఒక ఉద్యమంలా చేపట్టామని ప్రతి కార్యక్రమం కి మొక్కల పంపిణీ లేదా మొక్కలు నాటడం ఒక ఆనవాయితీ చేస్తున్నామని తెలియజేసారు. దీనిని అందరూ పాటిస్తే మనకు స్వచ్ఛమైన గాలి, మంచి వర్షాలు వస్తాయని తెలియజేస్తూ ప్లాస్టిక్ వినియోగం తప్పకుండా మానాలని లేకపోతే క్యాన్సర్ లాంటి ఎన్నో జబ్బులు వస్తాయని పరిశోధనలు తెలుపుతున్నాయని చెప్పారు.

## పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడం అందరి బాధ్యత

### – ఐసీడీఎస్ సీడీపీఓ లీలా పద్మావతి

రాయదుర్గం, మేజర్ న్యూస్: ప్లాస్టిక్ ను నిషేదించి, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యతను కాపుడుకోవడం అందరి బాధ్యత అని ఐసీడీఎస్ సీడీపీఓ లీలా పద్మావతి అన్నారు. పట్టణంలోని సరస్వతీ బస్తీ అంగన్ వాడీ కేంద్రంలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో వాహనాలను విరివిగా వాడడంతో వాటి నుండి వెలువడే వాయు కాలుష్యం విపరీతంగా పెరిగిందని తెలిపారు. అలాగే ప్లాస్టిక్ వాడకం మానవ మనుగడకే ప్రశ్నార్థకం అయిందని . కావున ప్లాస్టిక్ వాడకానికి దూరంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లవద్ద ఉన్న ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి వాతావరణాన్ని పరిరక్షించుకోవాలని ఆమె అన్నారు. అంతకు ముందు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా చిన్నారుల తల్లులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఈశ్వరమ్మ, జ్యోతి లక్ష్మి, అంగన్ వాడీ కార్యకర్తలు సరిత, క్రిష్ణవేణి, రామసుబ్బులు, రోజా, ఏఎన్ఎం సునీత పాల్గొన్నారు.

**ఎంపీడీఓ కార్యాలయంలో :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీఓ కొండన్న ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది మొక్కలను నాటారు. ఈ సం దర్భంగా నాటిన మొక్కలను పరిరక్షిం చాలని ఎంపీడీఓ సిబ్బం ది కి సూచించారు.



## దళితులకు వెన్నుపోటు పొడిచింది మాజీ సీఎం వైఎస్ జగనే

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: గత వైసిపి ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో దళితుల సంక్షేమ పథకాలన్నిటిని రద్దుచేసి... దళితులకు అన్యాయం చేసి వెన్నుపోటు పొడిచింది మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బిసిఆర్ దాస్ గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు మీద ఉన్న విదేశీ విద్యా దీవెనలను... చివరకు పేరు మార్చి జగనన్న విద్య దీవెనగా పేరు మార్చి.... మహనీయుడు అవమానించిన చరిత్ర వైఎస్ జగన్ అన్నారు.గత వైసిపి పాలనలో దళితులపై దాడులు, హత్యలు, దళిత మహిళలపై అత్యాచారాలు, భూముల ఆక్రమణలు, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ దారి మళ్లింపులు, ఎస్సీ ,ఎస్టీ కార్పొరేషన్లకు నిధులు రాకుండా నిర్వీర్యం చేసి దళితుల అభివృద్ధిని అడ్డుకుందని విమర్శించారు. ప్రస్తుతం రౌడీ షీటర్లను రోడ్లమీద కొట్టారని వారిని పరామర్శించేందుకు మాజీ సీఎం వైయస్ జగన్ వెళ్లడం .... సిగ్గుచేటని దాస్ అన్నారు. అనంతపురం రూరల్ మండలం కురుకుంట గ్రామపంచాయతీలో సర్వే నంబర్ 41 లో 7 ఎకరాల సీలింగ్ భూమిని దళితులకు కేటాయించిన ఇళ్ల స్థలాలను... వైసీపీ నాయకులు ద్వారా ఆక్రమించేందుకు ప్రయత్నించి... దళితులకు ద్రోహం చేశారని విమర్శించారు. ఏపీలో అనేక ముఖ్యమంత్రిలు పాలించారని. కానీ వైయస్ జగన్ హయాంలో .. దళితులకు చేసిన ద్రోహం ... గతంలో ఏ ముఖ్యమంత్రి చేయలేదని రాష్ట్రంలోని దళితులందరికి తెలుసునని బిసిఆర్ దాస్ పేర్కొన్నారు.

## పేద ప్రజలకు అండగా వైసిపి యువ నాయకుడు దాసరి వెంకట రమణ



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం గురుగుంట్ల గ్రామానికి చెందిననాగభూషణం కొడుకు మురళి కు గత 15 రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడటం జరిగింది.విషయం తెలుసుకున్న వైసిపి యువ నాయకుడు నాగులగుడ్డం దాసరి వెంకటరమణ మెరుగైన వైద్యం కోసం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.భవిష్యత్తులో వైద్యం నిమిత్తం ఇంకా ఆర్థిక సహాయం అందిస్తానని ఆ కుటుంబానికి భరోసాను కల్పించారు.అనంతరం గ్రామానికి చెందిన మాచర్లప్ప కుమారుడు వెంకట రమణ వివాహంనకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అదే గ్రామానికి చెందిన ఎర్రిస్వామి కుమార్తె అంజలి వివాహానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సేవ చేసేభాగ్యం కలగడం నిజంగా సంతోషకరమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ ,ఆది,హరి,రమేష్ ,మల్లి,కళ్యాణ్, ఓబులేష్, పవన్ ,కుమార్, పెన్నా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జోడి లింగాల సంగమేశ్వర స్వామి హుండీ లెక్కింపు..



కూడేరు మేజర్ న్యూస్: ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం కూడేరు గ్రామంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి హుండీ లెక్కింపు గురువారం జరిగినది,దేవస్థానం నందు హుండీలలో భక్తులు సమర్పించిన ముడుపులు, కానుకలను దేవాదాయ శాఖ పర్యవేక్షణ అధికారి ఎం వన్నూర్ప స్వామి, పర్యవేక్షణలో హుండీలను లెక్కింపు చేయడం జరిగింది. ఈ లెక్కింపులో మొత్తం రూపాయలు 3,80,594-00 మూడు లక్షల ఎనభై వేల ఐదు వందల తొంబయ్ నాలుగు రూపాయలు హుండీ లెక్కింపులో వచ్చినట్లు తెలిపారు ఈ మొత్తం 3 నెలలకు గాను వచ్చింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సాకే రమేష్ బాబు, సంగప్ప, ప్రవీణ్ స్వామి, అర్చకులు మహేష్ స్వామి, ఆలయ సిబ్బందిసాయినాథ్,సునీత భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## మార్కెట్ కమిటీ చేర్మెన్ ప్రమాణాస్వీకారానికి తరలిరండి

### – ఆహ్వానం పలికిన ఉండాల హనుమంతరెడ్డి



రాయదుర్గం, మేజర్ న్యూస్: ఈనెల 8వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక మార్కెట్ యార్డులో తాను చేయనున్న మార్కెట్ కమిటీ చేర్మెన్ ప్రమాణ స్వీకారానికి తరలి రావాలని నూతనంగా పదవి చేపట్టబోయే గొడిశల పల్లి ఉండాల హనుమంతరెడ్డి గురువారం మీడియా ద్వారా పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత, మంత్రి నారాలోకేష్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, భవిష్యత్ నేత కాలవ భరత్ సహకారంతో పదవి చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. నాతో పాటు మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్ మరియు డైరెక్టర్లు కూడా ప్రమాణ స్వీకారం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున టీడీపీ కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, రైతులు, వ్యాపారులు, శ్రేయోభిలాషులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## దేమకేతేపల్లి పంచాయతీ కార్యదర్శిగా మంజుల బాధ్యతల స్వీకరణ

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : మండలంలోని దేమకేతేపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి గా మంజుల గురువారం పంచాయతీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శిగా ఉన్న నాగేంద్ర నుంచి బాధ్యతలు తీసుకోవడం జరిగింది. పంచాయతీ కార్యదర్శి గా బాధ్యతలు చేపట్టిన మంజుల కు పంచాయతీ కార్యాలయ అధికారులు సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి, దుశ్శాలువతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ తిరుమలేశు పాల్గొన్నారు.



## తల్లికి, చెల్లికి వెన్నుపోటు పొడిచిన ఘనత జగన్‌కే దక్కుతుంది

### – విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు

హిందూపురం మేజర్ న్యూస్ : వై సిపి ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన వెన్నుపోటు కార్యక్రమాన్ని హిందూపురం టిడిపి నాయకులు తీవ్రంగా ఖండించారు. స్థానిక పట్టణంలోని హిందూపురం ప్రెస్ క్లబ్ లో తెలుగుదేశం నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్,జిల్లా టిడిపి అధ్యక్షుడు కొల్లకుంట అంజనప్ప తదితర టిడిపి నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వైసీపీ చేపట్టిన వెన్నుపోటు కార్యక్రమాన్ని తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ2024 జూన్ 4న అరాచక పాలనకు చమర గీతం పాడి ప్రజాభివృద్ధి, ప్రజా సమక్షేమానికి పట్టం కట్టిన దినమని తెలిపారు. వెన్నుపోటు పొడిచేది వైయస్సార్ సీపీకి చెల్లుతుందని ఆరోపించారు. ఎంతో చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కి రెండుసార్లు రాష్ట్రానికి సీఎం నిచేశారని అలాంటి పార్టీకి వెన్నుపోటు పొడిచి అధికార దాహం కోసం వైయస్సార్సీపి ఏర్పాటు చేశారని ఆరోపించారు. సొంతం చిన్నాయనకు గొడ్డలి పోటు, తల్లికి, చెల్లికి వెన్నుపోటు పొడిచిన మీరు నీతులు చెప్తారా అని




ప్రశ్నించారు.ఇప్పటికైనా గత వైసిపి పాలనలో చేసిన అరాచకాలు మానుకొని రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఎన్డీఏ ప్రభుత్వానికి అభినందించాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో నూతనంగా ఎంపికైన హిందూపురం పట్టణ ,రూరల్ మండల అధ్యక్షులు వెంకటేష్, రాము , మాజీ మున్సిపల్ చైర్మన్ జేవీ అనిల్ కుమార్, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ, మైనారిటీ డైరెక్టర్ డైమండ్ బాబా, రాష్ట్ర మహిళా నాయకురాలు రామాంజనమ్మ, శ్రీదేవి, టిడిపి నాయకులు అమర్నాథ్, బాచి, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ దేవరాయ ఉద్యాన కళాశాలలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

### 1000 మొక్కలు నాటి పర్యావరణం పై అవగాహన

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం నగర సమీపంలో వున్న శ్రీ కృష్ణ దేవరాయ ఉద్యాన కళాశాల లో ప్రపంచ పర్యావరణ దినోత్సవము సందర్బంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎన్ నారాయణ రెడ్డి, పర్యావరణ శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎల్ నాగిరెడ్డి ఆధ్వర్యంలో బోధన, బోధనేతర సిబ్బంది తో పాటుగా విద్యార్థిని, విద్యార్థులు కళాశాలలో దాదాపుగా 1000 మొక్కలు నాటారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్. పల్లె కృష్ణ కిషోర్ రెడ్డి, మానేజ్మెంట్ రిప్రెసెంటేటివ్ శ్రీ కాంత్ రెడ్డి విచ్చేసి నవగ్రహాలు, నక్షత్రాలు, రాసులు కి సంబంధించిన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు విద్యార్థిని, విద్యార్థులుకు పర్యావరణము మీద అవగాహనా కల్పిస్తూ మొక్కల యొక్క విశిష్టత గురుంచి తెలియపరిచి మొక్కలు నాటించారు. అలాగే ప్లాస్టిక్ వాడకం దానితో వచ్చే అనర్థాల గురించి వివరించారు. అదే విధంగా ప్రజలు అందరు పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలను




నాటి వాటిని పరి రక్షించి కాపాడాలని అలాగే ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించాలని తెలిపారు. కార్యక్రమం లో అధ్యాపకులు డాక్టర్ అరవింద, డాక్టర్. నాగరాజు,డాక్టర్. జీవన్, డాక్టర్. అనిల్, డాక్టర్. జవహర్ రెడ్డి, డాక్టర్. రంజిత్, డాక్టర్. శివరూప్, రూపావతి, డాక్టర్. బసవరాజు, డాక్టర్. రామాంజినేయులు, డాక్టర్. పవిత్ర, సాయినాథ్, డాక్టర్. యోగేష్, డాక్టర్. మంజుల, ప్రీతీ, వైష్ణవి, అఖిల, దీపిక మరియు డాక్టర్. తోయిజాక్షితో పాటుగా దాదాపు 200 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేత్ర పర్వంగా పాపహరణ దశమి సందర్భంగా శివ పార్వతుల కళ్యాణం



అనంతపురం, మేజర్ న్యూస్ : ప్రతి మనిషి తెలిసో తెలియకో ఎన్నో తప్పులు, పాపాలు చేస్తుంటారు వాటి యొక్క ఫలితాన్ని తప్పనిసరిగా ప్రతి మనిషి అనుభవించాల్సి ఉంటుందని వాటి నివారణ కొరకు జైష్ట మాసం లో శుక్ల పక్షం స్వాతి నక్షత్రం రోజున పాపహరణ దశమి రోజున శివునికి ప్రీతి కరంగా ఏదైనా కార్యక్రమం నిర్వహించాలని అందులో భాగంగా శివశక్తి సాయి దేవాలయం లో శివ పార్వతుల కల్యాణాన్ని నిర్వహించమని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్ తెలిపారు. ఈ దినం ఉదయం 7గం.లకు శివ పార్వతులకు మహన్యాస పూర్వక రుద్రాభిషేకం ఆ తర్వాత 10గం.ల నుండి 1గం.ల వరకు శివ పార్వతుల కళ్యాణం మనూరు నాగరాజు స్వామి వారి పౌరహిత్యం తో కల్యాణాన్ని శాస్త్రోక్తంగా కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కళ్యాణానికి వై.రుక్మిణి (సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్ మాతృమూర్తి) ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమం లో ఆలయ ధర్మకర్త శ్రీరాములు, సాయి ట్రస్ట్ సభ్యులు రాఘవేంద్ర,తదితరలు పాల్గొన్నారు.

## దాడి కేసులో నలుగురు రిమాండ్‌కు తరలింపు

తాడిపత్రి మేజర్ న్యూస్ :దాడి కేసులో నలుగురుని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు రూరల్ శివగంగాధర్ రెడ్డి తెలిపారు. వివరాల మేరకు మండల పరిధిలోని సజ్జలదిన్నె గ్రామంలో గణేష్ మరియు బాలయ్య పై జరిగిన దాడిలో ఇద్దరిని, అలాగే వేణుగోపాల్ రెడ్డి మరియు రంగయ్య పై జరిగిన దాడిలో ఇద్దరి ని అరెస్టు చేసి మొత్తం నలుగురిని గురువారం రిమాండ్ కు తరలించినట్లు సిఐ తెలిపారు.

## రాప్తాడు వద్ద పండమేరును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

### – ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు మేజర్ న్యూస్ : రాప్తాడు వద్ద పండమేరును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి వెంకటరమణ స్వామి దేవాలయానికి పూర్వవైవం తీసుకొస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు . గురువారం ఫండమేటి వెంకటరమణ స్వామి దేవాలయాన్ని ఆమె సందర్శించి పండమేరు పరిసరాలను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఇటీవల ఎగువ పక్కన కురిసిన భారీ వర్షాలకు పండమేరు ఉధృతంగా ప్రవహించి నీటితో కళకళలాడుతోందని ఈ పరిసరాలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి నిధులు మంజూరు చేయించి పనులు త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు రాప్తాడు అభివృద్ధి కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమని పారిశ్రామికంగా ,పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గంగలకుంట కిష్ట, మండల కన్వీనర్ పంపు కొండప్ప ,సర్పంచ్ సాకే తిరుపాల్, తెదేపా నాయకులు గ%శీ%గలకుంట రమణ, చిదకొండ బీరన్న , బండమీదపల్లె వెంకటరాముడు ,మహేష్ తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .





# రోడ్డు ప్రమాదంలో గాయపడిన నిత్యానందం

### – పరామర్శించిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి

మడకశిర మేజర్ న్యూస్: మండల పరిధిలోని చందకచర్ల గ్రామపంచాయతీ పరిధిలోగల కొత్తలం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మాజీ డీలర్ నాగరాజు తమ్ముడు నిత్యానందం గత కొద్ది రోజుల క్రితం ద్విచక్ర వాహనం ప్రమాదంలో గాయపడి కర్ణాటక రాష్ట్రం తుమకూరు పట్టణంలో గల శ్రీదేవి హాస్పటల్లో చికిత్స తీసుకొని అనంతరం కొత్తలం గ్రామంలో విశ్రాంతి తీసుకుంటున్న నిత్యానందాన్ని గురువారం వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి పరామర్శించారు. అనంతరం ఆరోగ్య పరిస్థితులను వారు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి అదేవిధంగా నాయకులు వైఎస్ఆర్సిపి పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు ధైర్యంగా పార్టీ కోసం కష్టపడిన నాయకులు నిత్యానందంకు వారు ధైర్యం చెబుతూ, వైఎస్ఆర్సిపి పార్టీ అండగా నిలుస్తుందన్నారు.. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ రామిరెడ్డి మడకశిర నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు కురుబ శేషాద్రి , నాగభూషన్ రెడ్డి,గోపి,నగేష్,దివాకర్, మరువపల్లి నాగరాజు మామనాగరాజు, ధనంజయ. మంజునాథ్.అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలి

కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల పరిధిలోని గోటుకూరు గ్రామపంచాయతీలోని బ్రాహ్మణపల్లి గ్రామ సర్వే నెం.148-1 లోని 2.42 ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా.... ప్రజా అవసరాలకు ఉపయోగపడేలా రెవెన్యూ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని గోటుకూరు గ్రామానికి చెందిన పలువురు రైతులు కోరుతున్నారు. గురువారం వారు మాట్లాడుతూ సర్వే నెం.148-1 లోని 2.42 ఎకరాల ప్రభుత్వ భూమికి ఓ వ్యక్తి తన పేరు మీద అడంగల్ పొంది, రెవిన్యూ అధికారులతో లాలూచీపడి ఖాతా నెంబర్లు సృష్టించి, వన్ బి ,అడంగల్ మంజూరు చేశారని, ఆ తర్వాత కూడా రిజిస్టర్ కూడా చేయించుకున్నాడని రైతులు తెలిపారు. ఆ తర్వాత 2022లో అప్పటి ఆర్డీవోకు ఫిర్యాదు చేయగా... ఆయన భూమిని సబ్ రిజిస్టర్ కు లేఖ రాసి వన్ బి, అడంగల్ లాక్ పెట్టారని తెలిపారు. మరలా ఇప్పుడు ఆ ప్రభుత్వ భూమిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్న వ్యక్తి.... మరలా ఇప్పుడు ఆ భూమికి లాక్ తీసేసివేయాలని కొందరి రెవిన్యూ అధికారులు ద్వారా అన్యాక్రాంతానికి ప్రయత్నిస్తున్నాడని తెలిపారు. దయచేసి రెవెన్యూ అధికారులు స్పందించి ఆ భూమికి సంబంధించిన పాసు పుస్తకాలు, రిజిస్టర్ పొందిన పత్రాలను రద్దుచేసి, ఈ ప్రభుత్వ భూమిని ప్రజల అవసరాలు, గ్రామపంచాయతీ అవసరాలకు, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# వ్యక్తి ఆత్మహత్య



పరిగి మేజర్ న్యూస్:మండల పరిధిలోని శ్రీరంగరాజులపల్లి ఎస్సీ కాలనీ చెందిన గంగాధర్ సుజాత కుమారుడు కుమార్తె ఉన్నారు. శ్రీనివాసులు(19) అనే యువకుడు గురువారం ఇంట్లో ఎవరులేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకొన్నాడు. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఇటీవలే శ్రీనివాసులు అక్క భర్త కృష్ణ మరణించడంతో మనస్థాపానికి గురై మద్యానికి బానిసై ఇంటిలో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు తెలిపారు. బంధువులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని మృతదేహాన్ని హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని ఎస్ఐ రంగడు యాదవ్ తెలిపారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా చెట్లు నాటిన తెదేపా నాయకులు

కూడేరు మేజర్ న్యూస్: కుడేరు మండలం అరవకూరు గ్రామంలో ని ప్రాథమిక పాఠశాల మరియు శ్రీ సిద్ధప్ప ఈశ్వరుడు స్వామి దేవాలయం నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఇంటిదగ్గర ఒక చెట్టు తప్పకుండ నాటాలని తెలిపారు. ఈకార్యక్రమంలో అరవకూరు టీడీపీ గ్రామ అధ్యక్షులు బంది శ్రీరాములు. మాజీ సర్పంచ్ కురుగుంట ప్రసాద్ పుట్టా.నరేష్.కురుబ శ్రీనివాసులు.బంది సంగప్ప.ఫిల్డ్ అసిస్టెంట్ వెంకటేష్. శేఖర్. పుట్టా శ్రీనివాసులు బట్టి సంగప్ప. బాష కురుబ సిద్ధప్ప. క్రిష్టప్ప. విశ్వనాథ. ఏరికల రమేష్. వీరితోపాటు పలువురు పాల్గొన్నారు.



# మడకశిర నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి

### – ప్రజల సమస్య పరిష్కారానికి సహకరిస్తా – టీ టైం విత్ ఎంఎస్ఆర్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

మడకశిర మేజర్ న్యూస్ : నియోజకవర్గ అభివృ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని అదేవిధంగా నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి సహకరిస్తానని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు. స్థానిక పట్టణంలో గురువారం టీ టైం విత్ ఎం ఎస్ ఆర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 13, 14 వార్డుల్లో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పర్యటించారు. నేరుగా ప్రజల వద్దకు ఎమ్మెల్యే వెళ్లి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. తమ ప్రాంతానికి ఎమ్మెల్యే స్వయంగా నడుచుకుంటూ రావడం పట్ల పట్టణ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. పలు సమస్యలపై ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు ప్రజలు వివరించారు. ప్రధానంగా పట్టణం లో మడకశిర ప్రభుత్వ ఆసుపత్రి వెనుకభాగంలో కొండ ప్రాంతంలో నివసి స్తున్న ప్రజలు తమ నివాసాల వద్ద మరుగుదొడ్లు నిర్మించుకునే వీలు లేకుండా పోయిందని, మరుగుదొడ్డి తవ్వడానికి మొత్తం కొండభాగం కావడంతో ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోయారు. దీనిపై ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు స్పందించి సంబంధిత అధికారులను పిలిపించి, ప్రత్యేక పైపులైన్ల విధానం ద్వారా మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని, అవసరమైన వారికి మరుగుదొడ్లు నిర్మించి ఇవ్వాలని అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం

ప్రజల ఇళ్లల్లో నుండి మురుగునీరు రోడ్లమీదకు రావడాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు సంబంధిత అధికారులను పిలిపించి డ్రైనేజీల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. డ్రైనేజీల నిర్మాణాలకు ప్రజలు సహకరించాలని, డ్రైనేజీ కాలువలపై మెట్ల నిర్మాణం, ఇతర నిర్మాణాలు అదేవిధంగా డ్రైనేజ్ కాలువలను పూడ్చడం వల్ల మురుగునీరు రోడ్లపైకి వస్తోందని, దీనివల్ల ప్రజలకు అంటురోగాలు వ్యాపిస్తాయని ప్రజలకు ఎమ్మెస్ రాజు సూచించారు. అనంతరం. మున్సిపల్ అధికారులు, సిబ్బంది



పనితీరుపై ప్రజలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వీధిదీపాల నిర్వహణ, మంచినీటి సరఫరా ఇతరత్రా సమస్యలపై ప్రజలను ఆయన అడిగి తెలుసుకున్నారు.. పారిశుధ్య నిర్వహణ విషయంలో మున్సిపల్ సిబ్బందికి ప్రజలు కూడా సహకరించాలని, అప్పుడే మడకశిర పట్టణం శుభ్రంగా ఉంటుందన్నారు.. పారిశుధ్యానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, ఈ విషయాలను కౌన్సిలర్లు ఎక్కడికక్కడ అప్రమత్తంగా ఉండి పర్యవేక్షించాలని ఆయన కోరారు. అనంతరం పట్టణంలోని మడకశిర ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు.. ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న రోగులకు అందుతున్న సదుపాయాలపై ఆయన ఆరా తీశారు. రోగులకు వైద్య సదుపాయాలు, డాక్టర్ల పనితీరుపై ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు రోగులను అడిగి తెలుసుకున్నారు. తమకు నాణ్యమైన వైద్యం అందుతోందని రోగులు చెప్పడంతో ఎమ్మెల్యే ఆసుపత్రిలోని వైద్య సిబ్బందిని అభినందించి, రోగులు సంతృప్తిగా వైద్యం చేయించుకుని తమ ఇళ్లకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, కౌన్సిలర్లు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# యోగాతో సమాజానికి ఆరోగ్యకరం : డిఎం అండ్ హెచ్ఓ





అనంతపురం, మేజర్ న్యూస్ : యోగాసనాలు వేయడం ద్వారా మనకు మన సమాజానికి ఆరోగ్యకరమని శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం చేకూరుతుందని డిఎం అండ్ హెచ్ఓ డా.ఈ.బి.దేవి , తెలిపారు. గురువారం ఉదయం యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆవరణం లో నర్సింగ్ విద్యార్థుల లతో పాటు కళాశాల సిబ్బందికి యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.లిఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఎంహెచ్వో మాట్లాడుతూ, నిత్యం యోగ చేయడం ద్వారా ప్రతి ఒక్కరిలోని ఒత్తిడి దూరమవుతుందన్నారు. మానవుని దైనందిక జీవితం ప్రస్తుతం ఉరుకుల పరుగుల మధ్య సాగుతోందని, ఈ క్రమంలో ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేయడం ద్వారా అనేక శారీరక రుగ్మతల నుండి కూడా బయటపడవచ్చన్నారు.అలాగే ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్ చేసుకుని జూన్ 21వ తేదీన నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలన్నారు. ఆరోగ్య, ఆనంద,ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ లలిత కుమారి మాట్లాడుతూ, ప్రతిరోజు యోగా చేయడం వలన ఆరోగ్యం బాగుంటుందన్నారు. యోగాను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగంగా చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ యోగ చేసి ఆరోగ్యంగా ఉండాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్ష అన్నారు.ఈ కార్యక్రమంలో దాదాపు 300 మంది యోగ అభ్యాసకులు పాల్గొని యోగాసనాలు వేశారు.

ఈ కార్యక్రమంలో డిఐ పి ఆర్ ఓ పి. గురుస్వామి శెట్టి, నర్సింగ్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ అనంతమ్మ ,ఆయుష్ డిపార్ట్మెంట్ అధికారులు డా. లాల్య నాయక్, డా. భాస్కర్, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ ,యోగా గురువులు కృష్ణవేణి, గురు రాజారావు, డెమో త్యాగరాజు, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, ట్యూటర్ అనురాధ ,నర్సింగ్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా మీనుగ వేణు వివాహం

### – నూతన వధూవరులను ఆశీర్వదించిన తెదేపా జిల్లా నాయకులు..

కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండలం ఇప్పేరు గ్రామపంచాయతీ పరిధిలోని పి.నాగిరెడ్డిపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ యూత్ కార్యకర్త మీనుగా వేణు వివాహం వారి స్వగృహమునందు అంగరంగ వైభవముగా జరిగినది, వీరి వివాహమునకు తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు భారీగా హాజరు కావడం జరిగినది, నూతన వధూవరులను ఆశీర్వదించడానికి తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, అనంతపురం జిల్లా ఏ డి సి సి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, రాష్ట్ర నాయకులు రామలింగారెడ్డి వివాహమునకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి పెండ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ చోళ సముద్రం మురళి,



ప్రధాన కార్యదర్శి శివయ్య, మండల నాయకులు అరవకూరు పుట్ట నరేష్, కడదరకుంట వెంకట నాయుడు, వడ్డే తిమ్మప్ప, నాగిరెడ్డిపల్లి నాగరాజు, ఈ పేరు డీలర్ శివ, దేవరాజ్, కలగళ్ల కిరణ్, మన్నెపాక నరసింహులు, నారాయణపురం లక్ష్మన్న, నాగిరెడ్డిపల్లి హరి,రాజశేఖర్ రవి తదితరులు నూతన దంపతులను ఆశీర్వదించారు..